# 'ప్రథమ చికిత్స' చేసి ప్రాణాపాయాన్ని తప్పించండి !

## (13 సెప్టెంబర్ "ప్రపంచ ప్రథమ చికిత్స దినం" సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల ప్రజలు పలు రకాలైన ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు వంటి దురదృష్టకర ఘటనల కారణంగా తక్షణమే వైద్య సహాయం అందక ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి తక్షణమే మనం చేయగలిగే చిన్న చిన్న ఉపశమన చర్యలను 'ప్రథమ చికిత్స (ఫస్ట్ ఏయిడ్)" అని పిలుస్తున్నాం. ప్రమాదం జరిగిన ప్రదేశానికి సమీపాన వైద్యులు అందుబాటులో ఉండకపోవచ్చు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని సమీప ఆసుపత్రి లేదా వైద్యుల వద్దకు చేర్చడానికి కొంత సమయం పట్టవచ్చు. గాయపడిన వ్యక్తిని వైద్యుని వద్దకు చేర్చుతూనే, ధైర్యాన్ని నూరి పోస్తూ తమకు అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించి, ఉపశమన చర్యలను చేపట్టడం, పరిస్థితి విషమించకుండా చూసుకోవడం, ప్రాణాపాయం తప్పించడం అనే ప్రథమ చికిత్స పట్ల ప్రతి ఒక్కరు కొంతమేరకు అవగాహన కల్పించడానికి ప్రతి ఏట సెప్టెంబర్ రెండవ శనివారం, అనగా 13 సెప్టెంబర్ 2025 రోజున ప్రపంచ దేశాలు "ప్రపంచ ప్రథమ చికిత్స దినం" పాటించడం 2000ల నుంచి ఆనవాయితీగా మారింది. ఘటనానస్థలానికి చేరిన సాధారణ పౌరులు చేయగలిగే ప్రథమ చికిత్సను సకాలంలో, సరైన పద్ధతిలో అందించడం ద్వారా వ్యక్తి ప్రాణాలను సహితం కాపాడే అవకాశాన్ని తీసుకోవడానికి ప్రతి ఒక్కరు ప్రథమ చికిత్స మౌళిక సూత్రాలను తెలుసుకొని ఉండాలని ప్రచారం చేయడం జరుగుతోంది.

### ప్రపంచ ప్రథమ చికిత్స దినం-2025:

1858లో జరిగిన ఘర్షణ పోరాటంలో గాయపడి ప్రాణాపాయ అంచున నిలిచిన సామాన్యులను స్వచ్ఛందంగా కాపాడటానికి హెన్రీ డ్యునాంట్ వెంటనే స్పందించి సత్వరమే ప్రథమ చికిత్స సదుపాయాలను కల్పించి అనేకుల ప్రాణాలను కాపాడడం జరిగింది. రెడ్‌క్రాస్ అండ్ క్రిసెంట్ సొసైటీ చొరవతో ప్రారంభంపైన ప్రథమ చికిత్స విధానం ద్వారా నేడు ప్రాణ నష్టాలను తగ్గించడం జరుగుతోంది. రోడ్డు లేదా రైలు ప్రమాదాలు, పాము/తేలు/కుక్క కాటు, వంటింటి కత్తి తెగడం, అగ్ని ప్రమాదాలు, ముక్కు/చెవులు/కంటిలో ఇతర వస్తువులు చేరడం, ఎముకలు విరగడం, రక్తస్రావా కలగడం లాంటి అనేక సందర్భాల్లో ఆ వ్యక్తికి ధైర్యం ఇస్తూనే రక్తస్రావాన్ని తగ్గించడం, టించర్ అయేడిన్ ప్రయోగించడం, బ్యాండేజ్‌లు వేయడం లాంటి ప్రథమ చికిత్స చర్యలకు పూనుకోవాలి. ప్రథమ చికిత్స నినాదంగా "లుక్ (చూడు) : థింక్ (ఆలోచించు) : ఆక్ట్ (స్పందించు)"ను తీసుకోవడం జరిగింది. ప్రతి బస్సు, రైలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రథమ చికిత్స బాక్సులు అందుబాటులో ఉండడం తప్పనిసరి. ప్రతి ప్రథమ చికిత్స బాక్సులో స్టెరిలైజ్డ్ కాటన్, బ్యాండేజ్ మెటీరియల్, టించర్ ఐయోడిన్, సీజర్ లాంటి అత్యవసర వస్తువులు ఉంటాయి. ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని సత్వరమే వైద్యుని వద్దకు చేర్చుతూనే లేదా ప్రయత్నాలు కొనసాగిస్తూనే, సురక్షిత ప్రాంతానికి తరలించడం, గాలి తగిలే విధంగా చూడడం, బిగువుగా ఉన్న దుస్తులను వదులు చేయడం, ద్రవాలను తాగించడం, ఎముకలు విరిగిన సూచన కనిపిస్తే వ్యక్తిని కదలకుండా చూడడం, షాక్‌లోకి వెళ్లకుండా మాట్లాడుతూ ఉండడం, గుండె పోటు వచ్చినట్లు అనిపిస్తే ఛాతీపై ఒత్తిడి (సిపిఆర్) పెంచడం, గాయాలకు అయోడిన్‌తో తడిపిన కాటన్‌తో కప్పడం, కృత్రిమ శ్వాస అందించడం, సమయస్ఫూర్తితో అవసరం అనుకున్న ప్రథమ చికిత్సలను చేయడం లాంటివని విధిగా చేయడానికి ప్రయత్నించాలి. ప్రథమ చికిత్స చేయడం కోసం అంటూ ఆసుపత్రికి తరలించడాన్ని ఆలస్యం చేయవద్దు.

ప్రాణాపాయం తప్పించడం, పరిస్థితి జటిలం కాకుండా చూడడం, ఉపశమన చర్యలు చేపట్టడం అనే మూడు సూత్రాల మీద నిలబడిన ప్రథమ చికిత్స ప్రక్రియతో 187 దేశాల్లో 150 మిలియన్ల సేవకులు నిరంతరం సేవలు అందిస్తున్నారు. ప్రపంచ మరణాల్లో 2.2 శాతం మంది రోడ్డు ప్రమాదాల్లోన చనిపోవడం చూస్తున్నాం. హెల్మెట్ వాడడం, సీటు బెల్ట్ పెట్టుకోవడం, ఆల్కహాల్ తీసుకొని డ్రైవింగ్ చేయకపోవడం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపకుండా ఉండడం లాంటి చిన్న చిన్న జాగ్రత్తలు ప్రాణాపాయాన్ని తగ్గించవచ్చనా తెలుసుకోవాలి. ప్రతి ఏట జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 1.35 మిలియన్ల చనిపోవడం, 50 మిలియన్లు గాయపడడం జరుగుతుంది. ఈ మరణాల్లో చాలా వరకు సత్వరమే ప్రథమ చికిత్స అందుబాటులోకి వస్తే తప్పించబడతాయని గమనించాలి. మన కళ్ల ముందు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి కొంత సమయాన్ని కేటాయించి ప్రథమ చికిత్స చేయడం నియమంగా పెట్టుకోవాలి. అధిక జనాభా కలిగిన దేశాల్లో రోడ్డు ప్రమాదాలు అధికంగా నమోదు కావడం సహజం. పౌరులు అందరు ప్రథమ చికిత్స పద్ధతులను తెలుసుకోవడం, ప్రచారం చేయడం, ప్రమాద సమయంలో చికిత్సకు పూనురడకోవడం లాంటి గుణాలను మనం అలవర్చుకోవాలి. ప్రథమ చికిత్సతో ప్రాణాలను కాపాడడం ఒక అదృష్టంగా భావించాలి.

-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700038

# చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట రీజినల్ రింగ్ రోడ్ భూ బాధితుల ధర్నా




నల్గొండ, సెప్టెంబర్ 12: రీజినల్ రింగ్ రోడ్డు భూ భాదితులు మరోసారి భగ్గుమన్నారు. అలైన్‌మెంట్ మార్చాలని, లేదంటే భూమికి బదులు భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట బాధిత రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఇటీవల భూములు, వివిధ గ్రామాల రైతుల వివరాలను సర్వే నంబర్లతో ప్రభుత్వం విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీంతో చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, వలిగొండ తదితర మండలాల్లోని వివిధ గ్రామాల్లో భూములు కోల్పోతున్న వందలాది మంది రైతులు రెండు గంటలకు పైగా ఆర్డీఓ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా కొనసాగించారు. ఈ ధర్నాకు బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, సీపీఐ, వివిధ ప్రజా సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. పోలీసులు సైతం అధిక సంఖ్యలో మోహరించి భారికేడ్లు ఏర్పాటు చేశారు. అయినా కూడా రైతులు ఆర్డీఓ కార్యాలయం చేరుకుని ధర్నా చేపట్టారు.

పెద్దల కోసం అలైన్‌మెంట్ మార్చి పేదల పొట్ట గొడుతున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రాణాలైనా వదులుకుంటాం గాని భూమిని వదులుకోమని నినాదాలను మిన్నంటించారు. పరిశ్రమ కోసం 40 కిలోమీటర్ల అలైన్‌మెంట్‌ను 28 కిలోమీటర్లు కుదించారని ధ్వజమెత్తారు. అనంతరం ఆర్డీఓ శేఖర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చి స్థానిక బస్టాండ్ వైపు ర్యాలీగా బయల్దేరారు. రైతులు జాతీయ రహదారిపై రాస్తారోకోకు ప్రయత్నిస్తుండగా పోలీసులు పసిగట్టి అడ్డుకున్నారు. దీంతో కొంతమేరకు ట్రాఫిక్ స్తంభించింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికటి సత్యం, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పల్లె వెంకట్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు గంగిడి మనోహర్ రెడ్డి, భూ నిర్వాసితుల కన్వీనర్ చింతల దామోదర రెడ్డి పాల్గొన్నారు.

# సెప్టెంబరు 12న న్యూఢిల్లీలో జ్ఞాన భారతంపై అంతర్జాతీయ సదస్సు... పాల్గొననున్న ప్రధాని

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:సెప్టెంబరు 12 సాయంత్రం 4:30 గంటలకు న్యూఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ జ్ఞాన భారతం సదస్సులో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొంటారు. జ్ఞాన భారతం పోర్టలును కూడా ఆయన ప్రారంభిస్తారు. రాతప్రతుల డిజిటలీకరణను వేగవంతం చేయడం, అందరికీ అందుబాటులోకి తెచ్చే ప్రక్రియను వేగవంతం చేయడానికి ఉద్దేశించిన ప్రత్యేక డిజిటల్ వేదిక ఇది. అనంతరం సభనుద్దేశించి ప్రసంగిస్తారు.

సెప్టెంబరు 11 నుంచి 13 వరకు నిర్వహించనున్న ఈ సదస్సు ఇతివృత్తం 'రాతప్రతుల వారసత్వం... భారతీయ వైజ్ఞానిక పునరుద్ధరణ'. అసమానమైన భారత రాతప్రతి సంపదను పునరుజ్జీవింపజేసే మార్గాలను చర్చించడంతోపాటు అంతర్జాతీయ వైజ్ఞానిక చర్చల్లో వాటిని కేంద్రంగా నిలపడం లక్ష్యంగా.. ప్రముఖ పండితులు, పరిరక్షకులు, సాంకేతిక నిపుణులు, విధాన నిపుణులను ఈ సదస్సు ఒక్కచోట చేరుస్తుంది. ఇందులో భాగంగా అరుదైన రాతప్రతుల ప్రదర్శనతోపాటు వాటి సంరక్షణ, డిజిటలీకరణ సాంకేతికతలు, మౌలిక డేటా ప్రమాణాలు, చట్టపరమైన ఏర్పాట్లు, సాంస్కృతిక దౌత్యం, పురాతన లిపిని అవగతం చేసుకోవడంపై నిపుణుల ప్రదర్శనలు కూడా ఉంటాయి.

# జీఎస్టీ ప్రయోజనాలు వినియోగదారులకు అందేలా కృషి చేస్తూ.. ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తామని ప్రతిజ్ఞ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) సహకారంతో ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంవోఎఫ్‌పీఐ) ఈరోజు ఆహార శుద్ధి రంగానికి చెందిన ప్రముఖ సంస్థల సీఈవోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఆహార శుద్ధి పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ చిరాగ్ పాస్వాన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశం.. ప్రభుత్వం, పరిశ్రమకు సంబంధించిన వ్యక్తుల మధ్య అర్థవంతమైన చర్చకు వేదికైంది. చారిత్రక జీఎస్టీ సంస్కరణలకు నేతృత్వం వహించిన ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రి, ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రికి కృతజ్ఞతలు చెబుతూ పరిశ్రమ ప్రతినిధులు ఈ సమావేశాన్ని ప్రారంభించారు.

అమూల్, బ్రిటానియా, కోకా-కోలా, డాబర్, డీఎస్ గ్రూప్, ఐటీసీ, పెప్సికో, రస్నా, మార్స్, ఓర్కా ఫుడ్స్, మోండెలెజ్, బిస్లెరీ, క్రెమికా ఫుడ్స్, మిసెస్ బెక్టార్, శ్రీనివాసా ఫామ్స్, హైఫన్ ఫుడ్స్ వంటి కంపెనీల అధినేతలు జీఎస్టీ రేటు తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు అందేలా కృషి చేస్తామని స్వచ్ఛందంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ రంగంలోని చిన్న సంస్థలను చైతన్యం చేయడం.. రైతులకు మెరుగైన విలువ లభించేలా చేయడం.. దిగుమతి ప్రత్యామ్నాయాలు, మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడం పట్ల వారి నిబద్ధతను స్పష్టం చేశారు. ఈ సంస్కరణలు ధరలను తగ్గించడమే కాకుండా డిమాండ్‌ను కూడా ప్రేరేపిస్తాయనీ.. దీంతో ఈ రంగం అభివృద్ధి మెరుగవుతుందని పరిశ్రమ ప్రముఖులు అభిప్రాయపడ్డారు.

ఇటీవల ప్రకటించిన తదుపరి తరం జీఎస్టీ సంస్కరణల గురించి ప్రధానంగా చర్చించారు. ఇవి పన్ను విధానాన్ని 5 శాతం, 18 శాతం అనే కేవలం రెండు స్లాబుల వ్యవస్థగా సరళీకరించాయి. సంక్లిష్టతను తగ్గించడం, ఇన్వర్టెడ్ పన్ను విధానాలను పరిష్కరించడం, వ్యాపార నిర్వహణ సౌలభ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా ఈ సంస్కరణలు ఆహార శుద్ధి రంగానికి గణనీయ ప్రయోజనం చేకూరుస్తాయని భావిస్తున్నారు. కీలకమైన ఆహార పదార్థాలు, పాడి ఉత్పత్తులు, బేకరీ, ప్యాకేజ్డ్ ఆహార ఉత్పత్తులు ఇప్పుడు 5 శాతం పన్ను పరిధిలోకి రావడం తో పాటు మరికొన్నింటిపై పూర్తిగా పన్ను రద్దయిన క్రమంలో ఈ రంగం వినియోగదారుల కొనుగోలు సామర్థ్యాన్ని పెంచడం, వ్యాపార సంస్థలకు మెరుగైన నగదు లభ్యతని అందించడంతో పాటు.. దేశీయ, ప్రపంచ మార్కెట్లలో బలమైన పోటీతత్వాన్ని ఇవ్వనున్నది.

ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రి శ్రీ చిరాగ్ పాస్వాన్ మాట్లాడుతూ.. ఆహార శుద్ధి రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలు, సమ్మిళిత వృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం పట్ల ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించారు. వాణిజ్య కార్యకలాపాల్లో జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలను రైతులు, ఎమ్ఎస్ఎమ్ ఈల నుంచి వినియోగదారుల వరకు అందరికీ సమానంగా అందించాలని పరిశ్రమ ప్రముఖులకు విజ్ఞప్తి చేశా రు.

ప్రధానమంత్రి సూచించిన "సంస్కరణ, పనితీరు, పరివర్తన" దార్శనికతను ఉటంకిస్తూ.. జీఎస్టీ సంస్కరణలు పన్ను విధానాన్ని సంస్కరించడం.. దీర్ఘకాలిక హెచ్చుతగ్గులను సరిదిద్దడం, వృద్ధికి కొత్త అవకాశాలను సృష్టించిన తీరును కేంద్ర మంత్రి వివరించారు. ఈ సంస్కరణల అతిపెద్ద లబ్ధిదారుల్లో ఆహార శుద్ధి రంగం ఒకటని ఆయన స్పష్టం చేశారు. విలువను మెరుగుపంచడాన్ని ప్రోత్సహిస్తూనే.. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించే సామర్థ్యం ఉన్న ఈ రంగానికి ఒక పరివర్తనాత్మక దశగా దీనిని ఆయన అభివర్ణించారు.

జీఎస్టీ సంస్కరణలు సజావుగా అమలు చేయడంలో సమష్టి బాధ్యతను పెంపొందించడమే నేటి సమావేశ లక్ష్యమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. వినియోగదారులకు ప్రయోజనాలను అందించడం, ఉత్పత్తి నాణ్యతను పెంచడం, అసంఘటిత రంగానికి సాధికారత కల్పించడం, రైతులకు ఎక్కువ ఆదాయ భద్రత కల్పించే లక్ష్యం కోసం పరిశ్రమ చురుగ్గా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం, పరిశ్రమ సకాలంలో పరిష్కారం కోసం కలిసి పనిచేయడానికి వీలుగా వారి సమస్యలు, అవరోధాలను ఎలాంటి సంకోచం లేకుండా పంచుకోవాలని ఆయన సీఈవోలను కోరారు. నమ్మకం, ఉద్దేశాల ప్రాముఖ్యతను పునరుద్ఘాటిస్తూ.. "నిజాయితీతో కూడిన ఉద్దేశం... నిజమైన నిబద్ధతతో మనం అంకితభావంతో పనిచేస్తూ కలిసికట్టు గా వికసిత్ భారత్ దార్శనికతను సాకారం చేసుకుందాం" అని శ్రీ చిరాగ్ పాస్వాన్ పేర్కొన్నారు. అనేక వ్యవసాయ ఉత్పత్తులకు ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్పత్తిదా రుగా భారత్ స్థానాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ.. విలువను మెరుగుపరచడంలో తక్కువ స్థాయి ఇప్పటికీ ఒక సవాలుగా ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానంలో పెట్టుబడులు పెట్టడం, వివిధ రకాల ఉత్పత్తులను అందించడం, ప్రపంచ మార్కెట్లలోకి విస్తరించడం కోసం ఈ సంస్కరణలను పరిశ్రమ ఒక అవకాశంగా భావించాలన్నారు. ఎమ్ఓఎఫ్‌పీఐ కార్యదర్శి శ్రీ ఏ.పీ. దాస్ జోషి మాట్లాడుతూ.. పన్ను విధానం హేతుబద్ధీకరణ, వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడంలో సంస్కరణల ప్రాముఖ్యాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. సంస్కరణలు సజావుగా అమలు చేయడంలో పరిశ్రమ అభిప్రాయం కీలకమని స్పష్టం చేసిన ఆయన.. దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపార సంఘాలు, వ్యాపార సంస్థలకు ఖచ్చితమైన సమాచారాన్ని వ్యాప్తి చేయడం కోసం సమష్టి కృషి అవసరమన్నారు. భవిష్యత్ వృద్ధికి కీలకమైన చోదకాలుగా ఆవిష్కరణలకు, విలువ మెరుగుపరచేందుకు ప్రాధాన్యమివ్వాలని ఈ రంగానికి చెందిన ప్రముఖులకు విజ్ఞప్తి చేశారు.

ఎగుమతుల రంగంలో గల అవకాశాలు, వివిధ రకాల ఉత్పత్తులను ఉత్పత్తి చేయడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడం గురించి పరిశ్రమ ప్రముఖులు తమ దృక్పథాల ను పంచుకున్నారు. మరింత సులభ తరం చేయాల్సిన అంశాలను కూడా వారు ప్రస్తావించారు. ఈ రంగం పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోవడంలో ప్రభుత్వం-పరిశ్రమ భాగస్వామ్య ఆశ్యకతను పునరుద్ఘాటిస్తూ సమావేశాన్ని ముగించారు. ఈ నెల 25 నుంచి 28 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో వరల్డ్ ఫుడ్ ఇండియా 4వ ఎడిషన్ నిర్వహించనున్నట్లు మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఆహార శుద్ధి రంగం కోసం భారత ప్రధాన ప్రపంచస్థాయి వేదికగా.. ఈ కార్యక్రమంలో నిర్వ హించే బీ2బీ, బీ2జీ సమావే శాలు, రంగాలవారీగా రౌండ్ టేబుల్ సమా వేశాలు, అంతర్జాతీయ ప్రద ర్శనలు, కొనుగోలుదారు-అమ్మకందారుల సమావేశాలు సహా మరెన్నో కార్యక్ర మాలు పెట్టుబడి, ఆవిష్కరణ, భాగ స్వా మ్యాలకు అనేక అవకాశాలను అందించనున్నాయి.

# సెప్టెంబరు 12న న్యూఢిల్లీలో జ్ఞాన భారతంపై అంతర్జాతీయ సదస్సు... పాల్గొననున్న ప్రధాని

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:సెప్టెంబరు 12 సాయంత్రం 4:30 గంటలకు న్యూఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ జ్ఞాన భారతం సదస్సులో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొంటారు. జ్ఞాన భారతం పోర్టలును కూడా ఆయన ప్రారంభిస్తారు. రాతప్రతుల డిజిటలీకరణను వేగవంతం చేయడం, అందరికీ అందుబాటులోకి తెచ్చే ప్రక్రియను వేగవంతం చేయడానికి ఉద్దేశించిన ప్రత్యేక డిజిటల్ వేదిక ఇది. అనంతరం సభనుద్దేశించి ప్రసంగిస్తారు.

సెప్టెంబరు 11 నుంచి 13 వరకు నిర్వహించనున్న ఈ సదస్సు ఇతివృత్తం 'రాతప్రతుల వారసత్వం... భారతీయ వైజ్ఞానిక పునరుద్ధరణ'. అసమానమైన భారత రాతప్రతి సంపదను పునరుజ్జీవింపజేసే మార్గాలను చర్చించడంతోపాటు అంతర్జాతీయ వైజ్ఞానిక చర్చల్లో వాటిని కేంద్రంగా నిలపడం లక్ష్యంగా.. ప్రముఖ పండితులు, పరిరక్షకులు, సాంకేతిక నిపుణులు, విధాన నిపుణులను ఈ సదస్సు ఒక్కచోట చేరుస్తుంది. ఇందులో భాగంగా అరుదైన రాతప్రతుల ప్రదర్శనతోపాటు వాటి సంరక్షణ, డిజిటలీకరణ సాంకేతికతలు, మౌలిక డేటా ప్రమాణాలు, చట్టపరమైన ఏర్పాట్లు, సాంస్కృతిక దౌత్యం, పురాతన లిపిని అవగతం చేసుకోవడంపై నిపుణుల ప్రదర్శనలు కూడా ఉంటాయి.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు.. కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్, సెప్టెంబర్ 12:జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమాశం శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ యంత్రాంగంతో పోలీసులు, ఎక్సైజ్ అధికారుల సమన్వయంతో మాదక ద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నట్లు వెల్లడించారు.

డ్రగ్స్ మూలాలను కూకటి వేళ్ళతో పెకిలించి వేయాలన్నారు. ప్రైవేట్ మందుల దుకాణాల్లో కూడా తనిఖీలు చేపట్టి డ్రగ్స్ అమ్మకాలు పరిశీలిలంచాలన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, హాస్టళ్ళు సందర్శించి డ్రగ్స్ వినియోగిస్తే కలిగే దుష్పరిణామాలతో పాటు మద్య, ధూమపానాలతో ఆపాదించే అనర్ధాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగంతో భవిష్యత్లో జరిగే శారీరక, ఆర్థిక నష్టంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

మత్తు పదార్థాల నిల్వలున్నట్లు అనుమానమున్నచోట డాగ్ స్క్వాడ్తో ముమ్మర తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే డ్రగ్ డిడక్షన్ కిట్లు తెప్పించినట్లు, అవసరానికనుగుణంగా మరిన్ని కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. డ్రగ్స్ వినియోగంపై జిల్లాలో ఉక్కుపాదం మోపుతామని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో కె మహేశ్వర్‌తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భర్తను హత్య చేసిన భార్య.. పరిహారం కోసం పులి చంపిందని నమ్మించేందుకు యత్నం

బెంగళూరు, సెప్టెంబర్ 12: ఒక మహిళ తన భర్తను హత్య చేసింది. పరిహారం కోసం పులి దాడిలో మరణించినట్లు నమ్మించేందుకు ప్రయత్నించింది. అటవీ శాఖ సిబ్బంది, పోలీసులు ఆ వ్యక్తి మృతదేహాన్ని పేడ కుప్ప నుంచి వెలికితీశారు.

కర్ణాటకలోని మైసూరు జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హున్సూరు తాలూకాలోని చిక్కహెజ్జూర్ గ్రామానికి చెందిన 45 ఏళ్ల వెంకటస్వామి, సల్లపురి భార్యాభర్తలు. అరెకా గింజ తోటల్లో కూలీలుగా వారు పనిచేస్తున్నారు.

కాగా, సెప్టెంబర్ 8న హెజ్జూర్ గ్రామంలో ఒక పులి కనిపించింది. అటవీ జంతువుల దాడి బాధితులకు ప్రభుత్వం రూ.15 లక్షల పరిహారం ఇస్తుందని తోటి కూలీలు మాట్లాడుకోవడాన్ని సల్లపురి విన్నది. దీంతో భారీ పరిహారం కోసం భర్తను హత్య చేయాలని ఆమె ప్లాన్ చేసింది. ఆహారంలో విషం కలిపి భర్త వెంకటస్వామిని హత్య చేసింది. ఇంటి వెనుక ఉన్న పేడ కుప్పలో మృతదేహాన్ని దాచింది.

మరోవైపు ఇంటి నుంచి బయటకు వెళ్లిన తన భర్త అదృశ్యమయ్యాడని ఆ మహిళ వాపోయింది.

గ్రామంలో తిరుగుతున్న పులి అతడ్ని ఈడ్చుకెళ్లి చంపి ఉంటుందని పోలీసుల వద్ద గగ్గోలు పెట్టింది. దీంతో అటవీ శాఖ సిబ్బంది, పోలీసులు కలిసి ఆమెతో పాటు జోరు వానలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. అయితే వెంకటస్వామి అదృశ్యమైనట్లు భార్య చెప్పిన ప్రాంతంలో అతడి మృతదేహం లభించలేదు. చివరకు అనుమానంతో వెంకటస్వామి ఇంటి పరిసరాల్లో వెతికారు. పేడ కుప్పలో దాచిన అతడి మృతదేహాన్ని బయటకు తీశారు.

కాగా, భార్య సల్లపురిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. దీంతో భర్తకు విషమిచ్చి చంపినట్లు ఆమె ఒప్పుకున్నదని పోలీస్ అధికారి తెలిపారు. పులి దాడిలో మరణించిన కుటుంబానికి ప్రభుత్వం భారీగా పరిహారం ఇస్తుందని తెలుసుకుని భర్తను ఆమె చేసిందని చెప్పారు. నిందితురాలిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# పెన్‌పహాడ్‌లో యూరియా కోసం రైతుల ఎదురు చూపులు

నల్గొండ, సెప్టెంబర్ 12: పెన్‌పహాడ్ పరిధిలోని చిదెళ్ల పీఏసీఎస్ కార్యాలయం వద్ద శుక్రవారం రైతులు యూరియా కోసం ఆందోళనకు దిగారు.

కార్యాలయానికి 400 బస్తాల యూరియా వచ్చిందని సమాచారం అందడంతో తెల్లవారుజాము నుంచే పీఏసీఎస్ సొసైటీ వద్దకు 3 వేల మంది రైతులు వరుస కట్టారు. తీరా ఒక్కొక్కరికీ ఒక బస్తాల చొప్పున పంపిణీ చేయడంతో దొరకని వారు అసహనానికి గురై ఆందోళనకు దిగారు.

అక్కడికి చేరుకున్న పోలీసులు రైతులతో మాట్లాడి ఆందోళనను సద్దుమణిగేలా చేశారు.

అనంతారం గ్రామ రైతు సామ నరేశ్‌రెడ్డి తన ఆవేదనను తెలుపుతూ.. నాటేసి రెండు నెలలైంది.

ఇంకా యూరియా ఎప్పుడొస్తదని ఎదురు చూస్తునే ఉన్నాం. 15 రోజుల కింద వేయాల్సిన యూరియా ఇప్పటికీ వేయలేదు. ః

ఇప్పుడు గూడా ఒక్కటే లోడు వచ్చిందంటున్నరు. పొద్దుగాలటి నుంచి యూరియా బస్తాల కోసం నిలుచున్నం. మళ్లీ లోడు ఎప్పుడత్తదో, ఎప్పుడు ఇస్తరోనని తన ఆవేదన వెలిబుచ్చాడు.

ప్రేమ ఆహ్వానము సేవ
చిమ్మపూడి ఫౌండేషన్
యువకవి సమ్మేళనం & 'యమునా విప్లవ కుమారులు' గ్రంథావిష్కరణ
తేది: ఆదివారము 14-09-2025, ఉ॥ 9-30 ని॥లకు
వేదిక : శ్రీ కళాసుబ్బారావు కళావేదిక, త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి, హైదరాబాదు.
ముఖ్య అతిథి, గ్రంథావిష్కర్త
డా॥ కె.వి. రమణాచారి గారు (IAS Rtd.)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు &
చిమ్మపూడి ఫౌండేషన్ గౌరవ సలహాదారులు
సభాధ్యక్షులు : శ్రీ బైస దేవదాసు గారు
'నేటినిజం' పత్రిక సంపాదకులు
విశిష్ట అతిథి : శ్రీ మౌనశ్రీ మల్లిక్ గారు
ప్రముఖ కవి, సినీ టీ.వీ., గీత రచయిత
ఆత్మీయ అతిథి : శ్రీమతి విశ్వైక గారు
ప్రముఖ కవయిత్రి, సినీ గీత రచయిత్రి
గ్రంథ రచయిత : శ్రీ పాలకోడేటి కృష్ణమూర్తి గారు
'యమునా విప్లవ కుమారులు' గ్రంథ రచయిత
గ్రంథ సమీక్షకులు : శ్రీ ప్రతాప వెంకట సుబ్బారాయుడు గారు
ప్రముఖ రచయిత
సభాసమన్వయ కర్త : శ్రీ చిమ్మపూడి శ్రీరామమూర్తి గారు
అధ్యక్షులు, చిమ్మపూడి ఫౌండేషన్
వచన కవితారచన పోటీలలో విజేతలైన పలు పాఠశాలల విద్యార్థులకు నగదు బహుమతి ప్రదానం.
యువ కవి సమ్మేళనంలో పాల్గొను కవులు, కవయిత్రులు
ఇంద్రావత్ రాహుల్ నాయక్, ఉప్పల లింగ, ముడావత్ లోకేందర్, పెద్దింటి శేషులక్ష్మన్, మాచర్ల శివప్రసాద్, మధు అమరగాని, మిద్దె సురేశ్, దేవులపల్లి రమేశ్. డా॥ రమ్య, భాను తేజశ్రీ, గీతానారాయణ రావు, మేఘన శివాని
కళా శారదాదీక్షితులు
కార్యదర్శి
త్యాగరాయ గాన సభ
ఆహ్వానించువారు
చిమ్మపూడి ఫౌండేషన్ కార్యవర్గం

# నందిమేడారంలో బాలల పరిరక్షణ పై అవగాహన సదస్సు



కరీంనగర్, సెప్టెంబర్ 12:పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నందిమేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుస్మిత నేతృత్వంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళ సాధికారిక కేంద్రం, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం వేర్వేరుగా స్థానిక పిహెచ్సి ధర్మారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బాలల పరిరక్షణ అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ సందర్భంగా బాలల సంరక్షణ అధికారి నిర్మల మాట్లాడుతూ పీసీపీఎన్డీటీ చట్టం, బాలల హక్కుల చట్టాలు, పని ప్రదేశాలలో మహిళల పై వేధింపుల చట్టంపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ కూతుర్లను తప్పకుండా బడికి పంపించి చదివించాలని ఆమె సూచించారు. బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో చట్టం ద్వారా వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని ఆమె వివరించారు . ఎట్టి పరిస్థితుల్లోనూ బాలికలకు బాల్య వివాహాలు చేయరాదని వాటిని అరికట్టడం అందరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.

బాలికలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ ను సంప్రదించాలని ఆమె సూచించారు . ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ను బాలికలు వాడకూడదని వాటితో సైబర్ నేరాలతో చిక్కుకునే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. బాల బాలికలు మాదకద్రవ్యాల కు దూరంగా ఉండి తమ ఉజ్వల భవిష్యత్తును కాపాడుకోవాలని ఆమె సూచించారు.

అత్యవసర సమయంలో అవసరమయ్యే హెల్ప్ లైన్ నెంబర్ లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మారం జడ్పీ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ షీల, నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, కౌన్సిలర్ వెంకటస్వామి, చైల్డ్ హెల్ప్ లైన్ వర్కర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

# కాశీ ఎల్లవేళలా భారత నాగరికతకు, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:నా పార్లమెంటరీ నియోజకవర్గానికి మిమ్మల్ని స్వాగతించడం నాకు గర్వకారణం. కాశీ ఎల్లవేళలా భారత నాగరికతకు, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక.

శతాబ్దాల కిందటే మన సంస్కృతీ సంప్రదాయాలు భారత్ నుంచి మారిషస్‌కు వెళ్లి అక్కడి దైనందిన జీవితంలో భాగమయ్యాయి. కాశీలో శాశ్వత గంగావాహిని లాగే.. నిరంతర భారతీయ సంస్కృతీ ప్రవాహం మారిషస్ ను సుసంపన్నం చేసింది.

నేడు మారిషస్ మిత్రులకు కాశీలో మనం స్వాగతం పలుకుతున్నాం. ఇది కేవలం లాంఛనప్రాయం మాత్రమే కాదు, ఆధ్యాత్మిక సంగమం. అందుకే భారత్ - మారిషస్ భాగస్వాములు మాత్రమే కాదు.. ఒకే కుటుంబమని నేను గర్వంగా చెప్తాను.

'పొరుగు దేశాలకు ప్రాధాన్యం' అన్న భారత్ విధానం, మన 'మహాసాగర్' లక్ష్యంలో మారిషస్‌ది కీలక పాత్ర. మార్చిలో మారిషస్ జాతీయ దినోత్సవానికి హాజరయ్యే అవకాశం నాకు లభించింది. అప్పుడే మా సంబంధాలను 'మెరుగైన వ్యూహాత్మక భాగస్వామ్యం'గా ఉన్నతీకరించాం. అన్ని రంగాల్లోనూ సహకారంపై నేడు వివరంగా మేం సమీక్షించాం. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపైనా చర్చించాం.

చాగోస్ ఒప్పందం ఖరారైన సందర్భంగా ప్రధానమంత్రి రాంగూలం గారికి, మారిషస్ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు. మారిషస్ సార్వభౌమత్వానికి ఇదొక చరిత్రాత్మక ప్రస్థానం. వలసవాద నిష్క్రమణకు, మారిషస్ సార్వభౌమత్వాన్ని సంపూర్ణంగా గుర్తించేందుకు భారత్ ఎప్పుడూ మద్దతిస్తూనే ఉంది. ఈ ప్రయాణంలో భారత్ ఎల్లవేళలా మారిషస్‌కు అండగా నిలిచింది.

మారిషస్ అభివృద్ధిలో విశ్వసనీయ ప్రాథమిక భాగస్వామిగా ఉండడం భారత్‌కు గర్వకారణం. మారిషస్ అవసరాలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా రూపొందించిన ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ఈ రోజు మేం ప్రకటించాం. ఇది మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంతోపాటు కొత్త ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. ఆరోగ్య రక్షణ సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తుంది.

భారత్ వెలుపల తొలి జనఔషధి కేంద్రాన్ని మారిషస్‌లో నెలకొల్పాం. నేడు మారిషస్‌లో ఆయుష్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, 500 పడకల సర్ శివ్ సాగూర్ రాం గూలం నేషనల్ హాస్పిటల్, పశువైద్య పాఠశాల, పశువుల ఆస్పత్రుల ఏర్పాటులో భారత్ సహకారాన్ని అందించాలని నేడు నిర్ణయించాం.

అదే సమయంలో.. చాగోస్ సముద్ర రక్షిత ప్రాంతం, ఎస్ఎస్ఆర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏటీసీ టవర్, హైవేలూ రింగ్ రోడ్డుల విస్తరణ వంటి ప్రాజెక్టులను కూడా మేం అభివృద్ధి చేస్తాం.

ఈ ప్యాకేజీ కేవలం సాయం కాదు.. మన సమష్టి భవితకు పెట్టుబడి.

యూపీఐ, రూపే కార్డులను మారిషస్‌లో గతేడాది ప్రారంభించాం. ఇప్పుడు స్థానిక కరెన్సీల్లో వాణిజ్యాన్ని ప్రారంభించే దిశగా కృషి చేస్తాం.

ఇంధన భద్రత మన భాగస్వామ్యానికి ముఖ్యాధారం. మారిషస్ ఇంధన పరివర్తనలో భారత్ అండగా నిలుస్తోంది. మేం మారిషస్‌కు 100 ఎలక్ట్రిక్ బస్సులను అందిస్తున్నాం. వాటిలో పదింటిని ఇప్పటికే పంపించాం. ఇంధన రంగంలో కుదిరిన సమగ్ర భాగస్వామ్య ఒప్పందం ఈ సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుంది. టామరిండ్ జలపాతం వద్ద 17.5 మెగావాట్ల తేలియాడే సౌర విద్యుత్ ప్లాంటు ఏర్పాటుకు కూడా సహకరించాలని మేం నిర్ణయించాం.

మానవ వనరుల అభివృద్ధి రంగంలో మాకు దీర్ఘకాల భాగస్వామ్యం ఉంది. మారిషస్‌కు చెందిన 5,000 మందికి పైగా పౌరులు ఇప్పటికే భారతదేశంలో శిక్షణ పొందారు. 500 మంది సివిల్ సర్వెంట్లకు శిక్షణ ఇవ్వాలని మార్చిలో నేను మారిషస్ ను సందర్శించిన సమయంలో నిర్ణయించాం. మొదటి బ్యాచ్ ప్రస్తుతం ముస్సోరీలో శిక్షణ పొందుతుండడం సంతోషాన్నిచ్చే విషయం.

మారిషస్‌లో కొత్త 'డైరెక్టరేట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ' ఏర్పాటుకు ఈ రోజు మేం నిర్ణయించాం. మిషన్ కర్మయోగి శిక్షణ మ్యాడ్యూళ్లను కూడా త్వరలోనే మారిషస్‌లో ప్రారంభించబోతున్నాం.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ- మద్రాస్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్మెంట్ రెండూ మారిషస్ విశ్వవిద్యాలయంతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందాలతో పరిశోధన, విద్య, ఆవిష్కరణల్లో మన భాగస్వామ్యం కొత్త శిఖరాలను చేరుతుంది.

స్వేచ్ఛాయుత, సార్వత్రిక, సురక్షిత, స్థిరమైన, సుసంపన్నమైన హిందూ మహాసముద్రం మన ఉమ్మడి ప్రాధాన్యం. ఈ నేపథ్యంలో.. మారిషస్ ప్రత్యేక ఆర్థిక మండలి భద్రతను బలోపేతం చేయడానికి, సముద్ర సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి భారత్ పూర్తిగా కట్టుబడి ఉంది.

హిందూ మహాసముద్ర ప్రాంతంలోని అంశాలపై భారత్ ఎల్లప్పుడూ అందరికన్నా ముందుగా స్పందించడమేకాకుండా, అక్కడ కీలక రక్షణ చర్యలనూ తీసుకుంటున్నది.

మారిషస్ తీర రక్షక దళం నావను తిరిగి బాగుచేసే పని భారత్‌లో జరుగుతోంది. అంతేకాకుండా, వారి 120 మంది అధికారులు భారత్‌లో శిక్షణ పొందుతున్నారు.

జలాధ్యయన (హైడ్రోగ్రఫీ) రంగంలో సహకారంపై ఈ రోజు ఓ ఒప్పందం కుదిరింది. రాబోయే అయిదేళ్లలో.. ఉమ్మడి సర్వేలు, నౌకాయాన చిత్రపటాలు, ఈఈజెడ్ సంబంధిత హైడ్రోగ్రఫీ డేటాపై కలిసి పనిచేస్తాం.

భారత్, మారిషస్ - రెండూ వేర్వేరు దేశాలే అయినా... వాటి స్వప్నాలు, గమ్యం ఒక్కటే.

ఈ ఏడాది సర్ శివ్ సాగర్ రాంగూలం 125వ జయంతిని నిర్వహించుకుంటున్నాం. ఆయన మారిషస్ జాతిపిత మాత్రమే కాదు... భారత్ - మారిషస్ మధ్య శాశ్వత వారధిని నిర్మించిన వాస్తుశిల్పి కూడా. మన సంబంధాలను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేలా కలిసి పనిచేయడానికి ఆయన జయంతి మనకు స్ఫూర్తినిస్తుంది.

# ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, ఆపద మిత్ర వలంటీర్లనూ కలిసి అభినందించిన ప్రధాని

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ డెహ్రాడూన్‌ను సందర్శించి.. ఉత్తరాఖండ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో వరద పరిస్థితినీ, మేఘ విస్ఫోటం, వర్షాలు, కొండచరియలు విరిగిపడడం వల్ల కలిగిన నష్టాన్నీ సమీక్షించారు.

ఉత్తరాఖండ్‌లో నష్టాన్ని అంచనా వేయడంతోపాటు అక్కడ చేపట్టిన సహాయ, పునరావాస చర్యలను సమీక్షించడానికి డెహ్రాడూన్‌లో ప్రధానమంత్రి అధికారిక సమావేశం నిర్వహించారు. ఉత్తరాఖండ్‌కు రూ.1200 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు.

ఈ ప్రాంతం, ఇక్కడి ప్రజలు కోలుకోవడానికి బహుముఖీన విధానం ఆవశ్యకమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస యోజన కింద ఇళ్ల పునర్నిర్మాణం, జాతీయ రహదారుల పునరుద్ధరణ, పాఠశాలల పునర్నిర్మాణం, పీఎంఎన్ఆర్ఎఫ్ ద్వారా ఉపశమనం, పశువులకు మినీ కిట్ల పంపిణీ వంటి సహాయక చర్యల్ని చేపడతారు.

ప్రధానమంత్రి ఆవాస యోజన – గ్రామీణ ఆవాస్ యోజన కింద.. ఇళ్ల పునర్నిర్మాణం కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ప్రత్యేక ప్రాజెక్టు' ద్వారా వరదల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు దెబ్బతిన్న కుటుంబాలకు ఆర్థిక సాయం అందుతుంది.

ఉత్తరాఖండ్‌లో నష్టాన్ని అంచనా వేయడం కోసం రాష్ట్రాలను సందర్శించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అంతర మంత్రిత్వ కేంద్ర బృందాలను పంపించింది. వారి వివరణాత్మక నివేదిక ఆధారంగా ముమ్మందు అందించాల్సిన సాయం వివరాలను పరిశీలిస్తారు.

ప్రకృతి వైపరీత్యంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రధానమంత్రి సంతాపం తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తుందని, అన్ని విధాలా సహాయాన్ని అందిస్తుందని చెప్పారు.

కొండచరియలు విరిగిపడడం, వరదల వంటి ఇటీవలి ప్రకృతి వైపరీత్యాల బారిన పడిన ఉత్తరాఖండ్‌లోని కుటుంబాలను ప్రధానమంత్రి పరామర్శించారు. బాధితులకు సంఘీభావం తెలిపారు. విపత్తులో ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వరదలు, సంబంధిత విపత్తుల్లో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 50,000 పరిహారాన్ని కూడా ప్రధానమంత్రి మోదీ ప్రకటించారు. ఇటీవలి వరదలు, కొండచరియలు విరిగిపడడం వల్ల అనాథలైన పిల్లలకు పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ పథకం ద్వారా సహాయం అందుతుందని తెలిపారు. వారి భవిష్యత్ సంరక్షణ, సంక్షేమానికి హామీ ఇచ్చారు.

ఈ దశలో రాష్ట్రాలకు ప్రకటించే ముందస్తు చెల్లింపులు సహా విపత్తు నిర్వహణ చట్టం, నియమాల పరిధిలోకి వచ్చే సహాయం ప్రస్తుత తాత్కాలిక ఉపశమనం కోసమేననీ.. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులు, కేంద్ర బృందాల నివేదిక ఆధారంగా ఈ అంచనాను కేంద్రం మరింత సమీక్షిస్తుందని ప్రధానమంత్రి చెప్పారు. తక్షణ ఉపశమన, సహాయక చర్యల్లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర పరిపాలక – ఇతర సేవా సంస్థల సిబ్బందిని ప్రశంసించారు.

పరిస్థితి తీవ్రతను గుర్తించిన ప్రధానమంత్రి... పరిష్కారం దిశగా కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలూ చేస్తుందని హామీ ఇచ్చారు.

# ఉపాధి అవకాశాలు పెంపొందించాలి.. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష



కరీంనగర్, సెప్టెంబర్ 12:పెద్దపల్లి జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఉపాధి అవకాశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీజీ ఐపాస్ కింద నూతన పరిశ్రమల ఏర్పాటుకు చేసుకున్న ప్రతీ దరఖాస్తును పరిశీలించి నిర్దిష్ట గడువులోగా అనుమతులు జారీ చేయాలన్నారు.

లీడ్ బ్యాంక్ మేనేజర్, పరిశ్రమ శాఖ అధికారులు, టాస్క్ అధికారులు సమన్వయంతో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందేలా శిక్షణ ఇప్పించాలని సూచించారు. టామ్ కామ్ ద్వారా విదేశాలలోని ఉద్యోగ అవకాశాలను జిల్లా యువత వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, ఆర్డీవో రంగా రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీలో జ్ఞాన భారతంపై అంతర్జాతీయ సదస్సు...

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: న్యూఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ జ్ఞాన భారతం సదస్సులో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొంటారు. జ్ఞాన భారతం పోర్టల్‌ను కూడా ఆయన ప్రారంభిస్తారు. రాతప్రతుల డిజిటలీ కరణను వేగవంతం చేయడం, అందరికీ అందుబాటులోకి తెచ్చే ప్రక్రియను వేగవంతం చేయడానికి ఉద్దేశించిన ప్రత్యేక డిజిటల్ వేదిక ఇది. అనంతరం సభనుద్దేశించి ప్రసంగిస్తారు.

సెప్టెంబరు 11 నుంచి 13 వరకు నిర్వహించనున్న ఈ సదస్సు ఇతివృత్తం 'రాతప్రతుల వారసత్వం... భారతీయ వైజ్ఞానిక పునరుద్ధరణ'. అసమానమైన భారత రాతప్రతి సంపదను పునరుజ్జీవింపజేసే మార్గాలను చర్చించడంతోపాటు అంతర్జాతీయ వైజ్ఞానిక చర్చల్లో వాటిని కేంద్రంగా నిలపడం లక్ష్యంగా.. ప్రముఖ పండితులు, పరిరక్షకులు, సాంకేతిక నిపుణులు, విధాన నిపుణులను ఈ సదస్సు ఒక్కచోట చేరుస్తుంది. ఇందులో భాగంగా అరుదైన రాతప్రతుల ప్రదర్శనతోపాటు వాటి సంరక్షణ, డిజిటలీకరణ సాంకేతికతలు, మౌలిక డేటా ప్రమాణాలు, చట్టపరమైన ఏర్పాట్లు, సాంస్కృతిక దౌత్యం, పురాతన లిపిని అవగతం చేసుకోవడంపై నిపుణుల ప్రదర్శనలు కూడా ఉంటాయి.

# సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి : పాలడుగు నాగార్జున

నల్గొండ, సెప్టెంబర్ 12: కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయాలని సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున అన్నారు. ఏచూరి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున, మండల కార్యదర్శి నలపరాజు సైదులు మాట్లాడుతూ.. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి అన్నారు. విప్లవ ధ్రువతార, కమ్యూనిస్టు పార్టీ ఐకాన్ అయిన ఏచూరి ఆశయ సాధనకు ప్రతి ఒక్క కమ్యూనిస్టు కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండ అనురాధ, మండల కమిటీ సభ్యులు జిల్లా అంజయ్య, బొల్లు రవీందర్, కొండా వెంకన్న, జంజరాల శ్రీనివాస్, కట్ట అంజయ్య, గోలి నరసింహ, కుడ్తాల భూపాల్, కందె యాదగిరి, భూతరాజు మహేశ్, కుందారపు సైదులు, గోలి శరత్ పాల్గొన్నారు

# పెంకిట్యాతండాలో ప్రత్యేక వైద్య శిబిరం

కారేపల్లి, సెప్టెంబర్ 12 : ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ పరిధిలోని సింగరేణి (కారేపల్లి) మండలం వెంకిట్యాతండాలో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బీక్యతండా ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి బి.హిమబిందు ఆధ్వర్యంలో తండావాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. షుగర్, బిపి, టీబీ వ్యాధిగ్రస్తులు ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని సూచించారు.

మద్యపానం, ధూమపానం, పాన్, గుట్కాలు నమలడం వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల అనారోగ్యాలు దరి చేరవన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గర్భిణీలు, స్థానికులకు పలు రకాల వ్యాయామాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ సూర్యం, ఏఎన్ఎం విజయలక్ష్మి, అనిత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడల వల్ల క్రమశిక్షణ పెరుగుతుంది.. సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం



కరీంనగర్, సెప్టెంబర్ 12: క్రీడల వల్ల క్రమశిక్షణ పెరుగుతుందని, మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం అన్నారు. రుద్రంగి మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలను ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మండల విద్యాధికారి రామకృష్ణతో కలిసి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. గెలుపు ఓటములు సమానంగా స్వీకరించడానికి ఆటలు ఆడాలన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# లియో క్లబ్‌లో చేరి విద్యార్థి దశలోనే సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

## -లయన్ ఎస్ కోదండరామ్, జిల్లా గవర్నర్




హైదరాబాద్, సెప్టెంబర్ 12:విద్యార్థి దశలోనే కళాశాల యువతలో, పాఠశాల విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించే లక్ష్యంతో లయన్స్ ఇంటర్నేషనల్ లియో క్లబ్బులను ఏర్పాటు చేయడం హర్షదాయకమని లయన్ సింహరాజు కోదండరామ్ అన్నారు. ఈ రోజు ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన లియో క్లబ్ ఆఫ్ ఆల్ఫోర్స్ వుమెన్స్ డిగ్రీ కాలేజీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆల్ఫోర్స్ లియో క్లబ్ అద్భుతమైన సమాజహిత కార్యక్రమాలను చేసి పౌర సమాజ ప్రశంసలను, పలు అవార్డులను పొందడం గర్వకారణమని తెలిపారు. లియో క్లబ్ నూతన కార్యవర్గంలో ప్రెసిడెంట్ కె సహశ్రీ, సెక్రటరీ కె తపస్విభు, కోశాధికారి ఎస్ శ్రీవిద్యలతో కూడిన 20 మంది లియో సభ్యులతో ఇన్‌స్టలేషన్‌లో భాగంగా ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ఫస్ట్ వైస్ గవర్నర్ లయన్ మోరె భద్రేశమ్ నిర్వహించి సభ్యుల బాధ్యతలను వివరించారు.

లయన్ భద్రేశం మాట్లాడుతూ విద్యార్థులు తమ అకడెమిక్ అంశాలతో పాటు వివిధ క్లబ్బుల్లో చేరి నూతన అనుభవాలను, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కళాశాల చైర్మన్ లయన్ వి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ యువత పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి లియో సేవలు ఎంతగానో ఉపకరిస్తున్నాయని అన్నారు. కళాశాల లియో సలహాదారు లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శాతవాహన లయన్స్ క్లబ్ బాధ్యులు లయన్ ఇనుగుర్తి రమేష్, లయన్ వి జగదీశ్వర చారి, లయన్ డి తిరుపతి రెడ్డి, లయన్ జి చంద్రశేఖర్, లయన్ పి సురేందర్, లయన్ ఎం మహేందర్ నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథి కేకు కట్ చేసి నూతన కార్యవర్గ సభ్యులకు రుచి చూపించారు. ఈ సందర్భంగా లియో సంతోషిణి, లియో రిషిత ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

# ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలి.. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



కరీంనగర్, సెప్టెంబర్ 12:పెద్దపల్లి జిల్లాలో వానాకాలం పంట వరి ధాన్యం కొనుగోలుకు సంబంధిత అధికారులు సన్నద్ధం పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ఖరీఫ్ సీజన్ 2025-26 కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలుపై అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూపొందించిన ప్రణాళిక, మౌలిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్వింటాల్ గ్రేడ్-ఏ రకం ధాన్యానికి రూ.2389, సాధారణ రకం ధాన్యానికి రూ.2369 మద్దతు ధర చెల్లిస్తామని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి, అడిషనల్ డీఆర్డీవో రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై మాట్లాడారు. అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా చేయాలని, పనులు ఆలస్యమైతే నిర్మాణ ఖర్చులు పెరిగి ప్రభుత్వంపై భారం పడుతుందన్నారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ ఈఈ భావ్ సింగ్, డీపీవో వీర బుచ్చయ్య, పీఆర్ ఈఈ గిరీష్ బాబు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ రామన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి సేవ చేయడంలో ఆయన కనబరిచే అచంచల నిబద్ధత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:శ్రీ మోహన్ భాగవత్ 75వ జన్మదినం సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఒక వ్యాసాన్ని ప్రజలతో ఈ రోజు పంచుకొన్నారు. ఈ వ్యాసంలో శ్రీ భాగవత్ స్ఫూర్తిదాయక జీవనంతో పాటు, దేశానికి సేవ చేయడంలో ఆయన కనబరిచే అచంచల నిబద్ధతను శ్రీ మోదీ వివరించారు. భరతమాతకు నిష్ఠగా సేవలను అందించడానికి శ్రీ మోహన్ జీ కి దీర్ఘాయుష్షుతో పాటు మంచి ఆరోగ్యం లభించాలని ప్రార్థిస్తున్నట్లు ప్రధాన మంత్రి పేర్కొన్నారు. సమాజం లో మార్పు, సద్భావనతో పాటు సోదరి-సోదర భావాన్ని బలపరచడంలో శ్రీ భాగవత్ తన పూర్తి జీవితాన్ని అంకితం చేశారంటూ శ్రీ మోదీ ఆయనకు హృదయపూర్వకంగా నమస్కరించారు. "వసుధైక కుటుంబ సిద్ధాంతాన్ని శ్రీ మోహన్ భాగవత్ స్ఫూర్తిగా తీసుకొని సామాజిక మార్పు, సద్భావనలతో పాటు సోదరీసోదర భావాన్ని బలపరచడానికి తన పూర్తి జీవనాన్ని అంకితం చేశారు.

ఆయన 75వ పుట్టినరోజు సందర్భంగా, మోహన్ గారితో పాటు వారి స్ఫూర్తిదాయక వ్యక్తిత్వంపై కొన్ని ఆలోచనలకు నేను అక్షర రూపాన్ని ఇచ్చాను.

# నిజామాబాద్ లోని విశ్వం డయాగ్నస్టిక్స్ లో అత్యాధునిక మమ్మోగ్రఫీ టెక్నాలజీ



నిజామాబాద్, సెప్టెంబర్ 12:వాల్త్ కేర్ టెక్నాలజీలో అగ్రగామి సంస్థ అయిన వ్యుజిఫిల్మ్ ఇండియా సంస్థ నిజామాబాద్‌లోని ఖలీల్ వాడి లో ఉన్న విశ్వం డయాగ్నస్టిక్స్ సెంటర్ లో అత్యాధునిక అమ్యులైట్ ఇన్నోవాలిటీ ఫుల్ ఫీల్డ్ డిజిటల్ మమ్మోగ్రఫీ (ఎఫ్ఎఫ్ఎం) వ్యవస్థను తీసుకొచ్చినట్టు ప్రకటించింది. విశ్వం డయాగ్నస్టిక్ సెంటర్లో శుక్రవారం పత్రికా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.

ఈ సందర్భంగా ప్యూజిఫిల్మ్ ఇండియా మెడికల్ సిస్టమ్స్ జీవిజన్ బిజినెస్ ఎడ్వైజర్ షన్ను పొండా మాట్లాడుతూ ప్యూజిఫిల్మ్ ఇండియాలో మన సమాజాలకు సాధికారత కల్పించేలా వైద్యంలో సరికొత్త ఆవిష్కరణలను విస్తరించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. నిజామాబాద్‌లో అమ్యులేట్ ఈన్నోవాలిటీని ఏర్పాటుచేయడం అనేది భారతదేశంలో మహిళల ఆరోగ్య పరీక్షలను బలోపేతం చేయడంలో మరో ముందడుగు అవుతుందని పేర్కొన్నారు.

టైర్-2 నగరాలకు అంతర్జాతీయ స్థాయి మిమ్మోగ్రఫీని తీసుకురావడం ద్వారా మరింతమంది మహిళలు త్వరగా వ్యాధిని గుర్తించే అవకాశాన్ని పొందుతారని, దీంతో ఖచ్చితమైన డయాగ్నసిస్, మెరుగైన వైద్యం అందుతాయని తెలిపారు. తాము చేపట్టిన 'త్వరగా గుర్తించండి. త్వరగా పోరాడండి' అని సీఎస్ఆర్ ప్రదారానికి కూడా మహిళల రొమ్ము క్యాన్సర్ పరీక్షల విషయంలో ఇది మద్దతిస్తుందని చెప్పారు. మహిళల ఆరోగ్యం, త్వరగా గుర్తించడం అనే విషయానికి మేం కట్టుబడి ఉన్నామని తెలిపారు.

విశ్వం డయాగ్నస్టిక్స్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ పెరిడాంటిస్ట్ డాక్టర్ రాసా విజయ్ మాట్లాడుతూ ప్యూజిపిల్స్ ఇండియాతో భాగస్వామ్యం ద్వారా అంతర్జాతీయ స్థాయి రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను నిజామాబాద్ ప్రాంతానికి తీసుకురాగలిగామని చెప్పారు. ఈ కొత్త సదుపాయంతో రోగులు అత్యంత నాణ్యమైన చిత్రాలు, తక్కువ రేడియేషన్, అత్యంత సౌఖ్యవంతమైన డయాగ్నస్టిక్ అనుభవం పొందగలరని అని తెలిపారు. నమ్మకమైన, రోగులకు అనుకూలమైని, అత్యాధునిక డయాగ్నస్టిక్ సేవలను నిజామాబాద్ వాసులకు అందించాలన్న తమ నిబద్ధతను ఇది మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.

అత్యాధునిక మమ్మాగ్రఫీ పరిష్కారాలను సమర్థంగా అందించడం ద్వారా మహిళల ఆరోగ్య పరీక్షలను బలోపేతం చేయాలన్న ప్యుజిపిల్మ్ ఇండియా వారి నిబద్ధతను భాగస్వామ్యం ప్రతిబింబిస్తుందని తెలిపారు. అమ్యులెట్ ఇన్నేవాలిటి పరికరం విశ్వాసం, ఖచ్చితత్వం, ఆవిష్కరణలకు మారుపేరు, వైద్య నిపుణులు తమ రోగుల సమస్యలను త్వరగా గుర్తించడానికి, అత్యున్నత నాణ్యతతో రొమ్ముక్యాన్సర్ స్క్రీనింగ్ చేయడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వివేకానంద, గైనకాలజిస్ట్ అరుణ, రేడియాలజిస్ట్ విశృత్, డాక్టర్ ముకుంద్, సుదర్శన్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూరెళ్ల పల్లె దవాఖాన వైద్యుడు అశోక్ సస్పెండ్

నల్గొండ, సెప్టెంబర్ 12: ఆత్మకూరు(ఎం) మండలంలోని కూరెళ్ల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న పల్లె దవాఖాన డాక్టర్ అశోక్‌ను జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం సస్పెండ్ చేశారు. కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీలో భాగంగా కూరెళ్ల పల్లె దవాఖానను తనిఖీ చేయగా డాక్టర్ అశోక్ విధుల్లో లేకపోవడంతో పాటు, ప్రతి రోజు సరిగ్గా విధులకు హాజరు కాకపోవడంతో వెంటనే సస్పెండ్ చేయాలని డీఎంహెచ్ఓని కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం తుక్కపురంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించి లబ్ధిదారులు ప్రభుత్వం విధించిన గడువులోపు నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. గురువారం కురిసిన భారీ వర్షంతో మండల కేంద్రంలోని బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో కలెక్టర్ పరిశీలించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ రాములు నాయక్, ఎంపీఓ పద్మావతి, పంచాయతీ కార్యదర్శులు శేఖర్, రాఘవేందర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు ఐడిబిఐ వితరణ అభినందనీయం : ఎంపీడీఓ శ్రీదేవి



ఖమ్మం, సెప్టెంబర్ 12:ఖమ్మం రూరల్ మండలంలోని ఎం వెంకటయ్య పాలెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐడిబిఐ భారీ వితరణ చేయడం ఎంతో అభినందనీయమని ఎంపీడీఓ కె. శ్రీదేవి అన్నారు. శుక్రవారం పాఠశాలకు ఖమ్మం ఐడిబిఐ బ్రాంచ్ రూ. 2 లక్షల విలువైన కంప్యూటర్లు, ఫ్యాన్లను ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ కృష్ణ ప్రసాద్, సూర్యాపేట బ్రాంచ్ మేనేజర్ నాగరాజు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ శ్రీనివాస్ హాజరయ్యారు. తొలుత పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ లెర్నింగ్ ల్యాబ్‌ను వారు ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలన్నారు.

పాఠశాల పురోభివృద్ధికి గ్రామ, ఇతర ప్రముఖులు పూనుకోవడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో పాఠశాల అభివృద్ధికి ఎలాంటి సహకారం అందించడానికైనా తాము సిద్ధంగా ఉన్నామని ఎంపీడీఓ తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచి ఫలితాలను రాబట్టాలని, తద్వారా తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐడిబిఐ సిబ్బంది వెంకన్న, శివ, రమేశ్, వెంకట్, గ్రామ పెద్దలు వెంకటరమణ నాగయ్య, నాగేశ్వంరావు, పాఠశాల హెచ్ఎం డివిఎన్ ప్రసాద్, ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ప్రజలకు శుభ్రత, నాణ్యత తో కూడిన సరిపడా మంజీరా నీళ్ళు

## -అదనంగా సరఫరా చేసేందుకు 200 కోట్లతో ప్రతిపాదనలు

## - మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులకు సూచించిన జగ్గారెడ్డి




సంగారెడ్డి సెప్టెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); సంగారెడ్డి ప్రజలకు శుభ్రత, నాణ్యత తో కూడిన సరిపడా మంజీరా నీళ్ళు అదనంగా సరఫరా చేసేందుకు 200 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేయండని మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులకు టి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సూచించారు. అదనంగా కొత్త ఫిల్టర్ బెడ్, కొత్త ఇంటెక్ వెల్ నిర్మాణం చేయాలని అధికారులను కోరారు శుక్రవారం సంగారెడ్డి లో మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులటఃఈఓ సమీక్ష సమావేశం నిర్వఘించారు. వవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ పండుగలప్పుడు ఉదయం, సాయంత్రం అదనంగా రెండు గంటల పాటు మంజీరా నీళ్ళు ఇవ్వాలన్నారు..... సంగారెడ్డి మున్సిపాలిటీ లో ఇప్పుడున్న ఫిల్టర్ బెడ్ కు అదనంగా మరో ఫిల్టర్ బెడ్ , ఇంటెక్ వెల్ నిర్మించాల నీ ప్రతిపాదన ఉందని అవసరమైన చోట కొత్త డిస్ట్రిబ్యూషన్ లైన్స్, ట్యాంక్ ల నిర్మాణం చేపట్టాలని సూచించారు..... ఇరిగేషన్ అలకేశన్ అవసరం ఉందని .... హిందువులు, ముస్లిం లు, క్రిస్టియన్ ల పండుగ ల సందర్భం లో ఉదయం తో పాటు సాయంత్రం సమయం లో రెండు గంటల పాటు నీరు ఇచ్చేలా ఏర్పాట్లు ఉండాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించిచారు సంగారెడ్డి పట్టణ శివారు గ్రామాలైన కల్పగురు, కులబ్ గురు, తాల్లపల్లి , గంజి గూడెం , ఇరుగు పల్లి, కోత్లపూర్, ఫసల్ వాది తదితర గ్రామాల వరకు త్రాగు నీటి సరఫరా ఉండేలా డిజైన్ చేయాలన్నారు. రానున్న యాభై ఏళ్ల వరకు సంగారెడ్డి మున్సిపాలిటీ కి ఎలాంటి తాగునీటి ఇబ్బందులు రాకుండా ఉండేలా ప్రణాళికలు తయారు చేయాలని, ఇరిగేషన్, ఖీచి అధికారులతో కలిసి మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించేందుకు నిర్ణయం తెసుకున్తమన్నారు.... ఉమ్మడి రాష్ట్రం లో సంగారెడ్డి మున్సిపాలిటీ కి ప్రత్యేకంగా మంజీరా వాటర్ స్కీమ్ తెచ్చాను.... రాష్ట్ర విభజన తర్వాత మంజీరా వాటర్ స్కీమ్ ను నాశనం చేశారు..... మంజీరా వాటర్ స్కీమ్ స్థానం లో మిషన్ భగీరథ ను తెచ్చి వాటర్ సరఫరా కు ఇబ్బందులు తెచ్చారు...... గతం లో ఉమ్మడి రాష్ట్రం లో మంజీరా స్కీమ్ ఇచ్చిన మాదిరిగా నీటి సరఫరా ఉండాలంటే ఏం చేయాలో చెప్పండి అంటూ అధికారులను అడిగి తెలుసుకున్న జగ్గారెడ్డి.... ఇప్పుడున్న రెండు మోటార్లు స్థానం లో మరో రెండు కొత్త మోటార్లు కావాల నీ కోరిన అధికారులు.... పండుగల రోజు ఉదయం, సాయంత్రం రెండు గంటలు మంజీరా నీరు రావాలని అధికారుల ను జగ్గారెడ్డి ఆదేశించేరు. మిషన్ భగీరథ పై ఆధారపడకుండా సరఫరా చేయాలన్న జగ్గారెడ్డి.... కొంత మేర మిషన్ భగీరథ పై ఆధారపడాల్సి వస్తుందని తెలిపిన అధికారులు.... ఉమ్మడి రాష్ట్రం లో మిషన్ భగీరథ కు సంబంధం లేకుండా మంజీరా నీరు ఇచ్చినప్పుడు ఇప్పుడు ఎందుకు సాధ్యం కాదు అని కారణం ఏంటి? అధికారులను ప్రశ్నించారు. మంజీరా వాటర్ స్కీమ్ లో ఎందుకు అప్పుడు మార్పులు చేయాల్సి వచ్చిందని అధికారులను ఆరా తీసిన జగ్గారెడ్డి మిషన్ భగీరథ తో సంబంధం లేకుండా డైరెక్ట్ గా పాత మంజీరా వాటర్ స్కీమ్ మాదిరిగా నేరుగా సంగారెడ్డి మున్సిపాలిటీ కి మంజీరా నీళ్ళు సరఫరా చేయాలని, ఇది నా టార్గెట్ అని అధికారులకు తెలిపారు. రాజం పేట ఫిల్టర్ బెడ్, ఇంటెక్వెల్ పునరుద్దరణ కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించగా ఫిల్టర్ మీడియా ను రీప్లేస్ చేసే అవసరం ఉందని అధికారులు తెలిపారు

# సీఎం రేవంత్ రెడ్డి, భారతీయ జనతా పార్టీల మధ్య రహస్య మైత్రి

## – బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో నిప్పులు

హైదరాబాద్ సెప్టెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): సీఎం రేవంత్ రెడ్డి, భారతీయ జనతా పార్టీల మధ్య కొనసాగుతున్న రహస్య మైత్రిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతిదానికీ సీబీఐ ఎంక్వైరీ అని ఒంటికాలి మీద లేచిన బీజేపీ నేతలు గ్రూప్-1 స్కాం మీద అదే విచారణ ఎందుకు కోరడం లేదు? అని ప్రశ్నించారు. రేవంత్-బీజేపీల రహస్య మైత్రికి ఇది తాజా ఉదాహరణ మాత్రమే! నన్నారు.. సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి.. చోటే భాయ్‌కి చీమ కూడా కుట్టకుండా బడే భాయ్ పార్టీ బీజేపీ పహారా కాస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎన్ని సమస్యలొచ్చినా.. రేవంత్ ఎన్ని స్కాములకు పాల్పడినా, బీజేపీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉంటది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. గ్రూప్-1 నిర్వహణలో ఘోరమైన అవకతవకలు జరిగి ఏకంగా పరీక్షనే రద్దు చేయాలని హైకోర్టు చెప్పినా రాష్ట్ర బీజేపీ కిమ్మనదు అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం చేసిన నేరపూరిత నిర్లక్ష్యం మీద డబ్బులకు జాబులు అమ్ముకున్నారన్న ఆరోపణల మీద బీజేపీ మౌనానికి కారణమేంది?

# జేసీబీ ద్వారా గోతి తీసి ఖననం

అమరావతి, సెప్టెంబర్ 12:జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్, పలిమేల మండలంలోని సరిహద్దుల్లో పిడుగుపాటుకు 94 గొర్రెలు మృతి చెందాయి. లంకలగడ్డ గోదావరి సమీపంలో గురువారం రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో పిడుగు పడి 94కు పైన గొర్రెలు మృతి చెందినట్లు గొర్రె కావర్లు (బిష్త్రవ బష్త్రవజూష్త్రవతీటబ) తెలిపారు.

మేత కోసం మహాదేవపూర్ మండలం అంబటి పెల్లి గ్రామానికి చెందిన కాత్రేవుల సమ్మయ్య, కాత్రేవుల ఆది, కాత్రేవుల కతరసాల, మల్లేష్, పున్నమి చంద్రుడు గొర్రెలు మేత కోసం లింకలగడ సమీపంలోకి గోదావరి వద్ద పడుకొని పెట్టి చుట్టూ కంచె వేసి భోజనం కోసం(టనీత్ టనీనీట) అంబటి పెళ్ళికి ఇంటికి రాగా భోజనం అనంతరం వెళ్లి చూసేసరికి 94 గొర్రెలు భారీ వర్షానికి పిడుగుపాటుకు చనిపోయినట్టు వారు తెలిపారు.

తమ వృత్తి గొర్రె కాపర్లమనీ, మొత్తం గొర్లు చనిపోవడంతో వీధిన పడ్డామని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ అభినందనీయం : పసుపులేటి వీరబాబు

ఇల్లెందు, సెప్టెంబర్ 12 : ప్రస్తుత సమాజంలో ఉన్నత చదువులు చదివి, పది మంది విద్యార్థులకు ఉపయోగపడేలా వారికి అవసరమైన పుస్తకాలను గ్రంథాలయానికి బహూకరించడం అభినందనీయమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు. శుక్రవారం ఇల్లెందు పట్టణం జెకె సెంటర్ గ్రంథాలయానికి పట్టణానికే చెందిన అందే శరణ్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఎంటెక్ ఎంట్రెన్స్ కు సంబంధించిన విలువైన పుస్తకాలను కొని గ్రంథాలయానికి గ్రంథాలయ చైర్మన్ వీరబాబు సమక్షంలో గ్రంథాలయ బాధ్యులు రుక్మిణికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అందే సతీశ్, శ్రీను, ఉపేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో యూరియా కోసం రైతులు అష్టకష్టాలు

## -తెల్లవారు జాము నుంచే విక్రయ కేంద్రాల వద్ద బారులు



సూర్యాపేట సెప్టెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : రాష్ట్రంలో యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. రైతులు తెల్లవారు జాము నుంచే విక్రయ కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. గంటల కొద్దీ వేచి చూసినా ఒకటి, రెండు బస్తాలే ఇస్తున్నారని అసంతృప్తితో వెనుదిరుగుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు. తాజాగా సూర్యాపేట జిల్లాలో యూరియా లైన్‌లు జాతరను తలపిస్తున్నాయి. కాగా, అర్వపల్లి పీఏసీఎస్‌కు శుక్రవారం లారీ లోడ్ యూరియా రాగా ఎవ్వరికి సరిపోకపోవడంతో రైతులు అధికారులను ఎన్ని బస్తాలు వచ్చాయని నిలదీయగా పొంతలు లేని సమాధానం చెప్పారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు హైవేపై యూరియా కోసం రైతులు వేచి చూడడం జాతరను తలపించింది. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ఎట్టకేలకు పోలీసుల బందో బస్తుల మధ్య యూరియాను సరఫరా చేశారు.

# కోల్‌కతాలో 16వ కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్-2025ను ప్రారంభించనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సెప్టెంబర్ 13 నుండి 15 వరకు మిజోరం, మణిపూర్, అస్సాం, పశ్చిమ బెంగాల్ మరియు బీహార్‌లను సందర్శిస్తారు.

సెప్టెంబర్ 13న, ప్రధానమంత్రి మిజోరంను సందర్శించి, ఉదయం 10 గంటలకు ఐజ్వాల్‌లో రూ. 9000 కోట్లకు పైగా విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, ప్రారంభిస్తారు. ఆయన ఒక ప్రజా కార్యక్రమంలో కూడా ప్రసంగిస్తారు.

ఆ తర్వాత, ప్రధానమంత్రి మణిపూర్‌ను సందర్శించి, మధ్యాహ్నం 12:30 గంటలకు చురచంద్‌పూర్‌లో రూ. 7,300 కోట్లకు పైగా విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. ఈ సందర్భంగా ఆయన సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అంతేకాకుండా, ఇంఫాల్‌లో మధ్యాహ్నం 2:30 గంటలకు రూ. 1,200 కోట్లకు పైగా విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రారంభించి, ఒక ప్రజా కార్యక్రమంలో ప్రసంగిస్తారు

ఆ తర్వాత ప్రధానమంత్రి అస్సాంను సందర్శించి, సాయంత్రం 5 గంటలకు గువహతిలో జరిగే భారతరత్న డాక్టర్ భూపేన్ హజారికా 100వ జయంతి వేడుకల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తారు.

సెప్టెంబర్ 14న, అస్సాంలో రూ. 18,530 కోట్లకు పైగా విలువైన ప్రధాన మౌలిక సదుపాయాలు మరియు పారిశ్రామిక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించి, శంకుస్థాపన చేస్తారు. ఉదయం 11 గంటలకు దరాంగ్‌లో వివిధ ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేస్తారు మరియు ఒక ప్రజా కార్యక్రమంలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత, మధ్యాహ్నం 1:45 గంటలకు గోలాఘాట్‌లోని అస్సాం బయో-ఇథనాల్ ప్రైవేట్ లిమిటెడ్, నుమాలిగఢ్ రిఫైనరీ ప్లాంట్‌ను ఆయన ప్రారంభిస్తారు. గోలాఘాట్‌లో పాలీప్రొపైలిన్ ప్లాంట్‌కు కూడా ఆయన శంకుస్థాపన చేస్తారు. సెప్టెంబర్ 15న, ప్రధాని పశ్చిమ బెంగాల్‌ను సందర్శించి, ఉదయం 9:30 గంటల కు కోల్‌కతాలో 16వ కంబైన్డ్ కమాం డర్స్ కాన్ఫరెన్స్-2025ను ప్రారంభిస్తారు.

ఆ తర్వాత, మధ్యాహ్నం 2:45 గంటలకు ప్రధానమంత్రి బీహార్‌ను సందర్శించి, పూర్నియా విమానాశ్రయం యొక్క కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రారంభిస్తారు. ఇంకా, ఆయన పూర్నియాలో దాదాపు రూ. 36,000 కోట్ల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, ప్రారంభిస్తారు మరియు ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. బీహార్‌లో జాతీయ మఖానా బోర్డును కూడా ఆయన ప్రారంభిస్తారు.

ఐజ్వాల్‌లో ప్రధాని 9000 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టులు రైల్వేలు, రోడ్డు మార్గాలు, ఇంధనం, క్రీడలు వంటి అనేక రంగాలకు ఉపయోగపడతాయి.

ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు మరియు చివరి మైలు కనెక్టివిటీకి తన నిబద్ధతకు అనుగుణంగా, మిజోరం రాజధానిని మొదటిసారిగా భారత రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించే రూ. 8,070 కోట్ల విలువైన బైరాబి-సైరాంగ్ కొత్త రైలు మార్గాన్ని ప్రధానమంత్రి ప్రారంబిస్తారు. సవాలుతో కూడిన కొండ ప్రాంతంలో నిర్మించిన ఈ రైలు ప్రాజెక్టులో సంక్లిష్టమైన భౌగోళిక పరిస్థితులలో నిర్మించిన 45 సొరంగాలు ఉన్నాయి. అదనంగా, ఇందులో 55 ప్రధాన వంతెనలు మరియు 88 చిన్న వంతెనలు కూడా ఉన్నాయి. మిజోరం మరియు దేశంలోని మిగిలిన ప్రాంతాల మధ్య ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ ఈ ప్రాంత ప్రజలకు సురక్షితమైన, సమర్థవంతమైన మరియు ఖర్చుతో కూడుకున్న ప్రయాణ ఎంపికలను అందిస్తుంది. ఇది ఆహార ధాన్యాలు, ఎరువులు మరియు ఇతర ముఖ్యమైన వస్తువుల సకాలంలో మరియు నమ్మదగిన సంఘరాను కూడా నిర్ధారిస్తుంది, తద్వారా మొత్తం లాజిస్టికల్ సామర్థ్యం మరియు ప్రాంతీయ ప్రాప్యతను మెరుగుపరుస్తుంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి సైరంగ్ (ఐజ్వాల్)- ఢిల్లీ (ఆనంద్ విహార్ టెర్మినల్) రాజధాని ఎక్స్‌ప్రెస్, సైరంగ్-గువహతి ఎక్స్‌ప్రెస్ మరియు సైరంగ్-కోల్‌కతా ఎక్స్‌ప్రెస్ అనే మూడు కొత్త ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా జెండా ఊపి ప్రారంభిస్తారు. ఐజ్వాల్ ఇప్పుడు రాజధాని ఎక్స్‌ప్రెస్ ద్వారా ఢిల్లీతో నేరుగా అనుసంధానించబడుతుంది. సైరంగ్-గువహతి ఎక్స్‌ప్రెస్ మిజోరం మరియు అస్సాం మధ్య రాకపోకలను సులభతరం చేస్తుంది. సైరంగ్-కోల్‌కతా ఎక్స్‌ప్రెస్ మిజోరంను కోల్‌కతాకు నేరుగా కలుపుతుంది. ఈ మెరుగైన కనెక్టివిటీ ఆసుపత్రులు, విశ్వవిద్యాలయాలు మరియు మార్కెట్లకు ప్రాప్యతను మెరుగుపరుస్తుంది, తద్వారా ఈ ప్రాంతం అంతటా విద్యా, సాంస్కృతిక మరియు ఆర్థిక సంబంధాలను బలోపేతం చేస్తుంది. ఇది ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తుంది మరియు ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని గణనీయంగా పెంచుతుంది.

రోడ్డు మౌలిక సదుపాయాలకు ప్రధాన ప్రోత్సాహకంగా, ప్రధాన మంత్రి బహుళ రోడ్డు ప్రాజెక్టులకు పునాది వేస్తారు. ఇందులో ఐజ్వాల్ బైపాస్ రోడ్డు, థెన్జాల్-సియాల్సుక్ రోడ్డు మరియు ఖాంకాన్-రోంగురా రోడ్డు ఉన్నాయి. ప్రధానమంత్రి ఈశాన్య ప్రాంత అభివృద్ధి చొరవ (PM-DevINE) పథకం కింద రూ. 500 కోట్లకు పైగా విలువైన 45 కి.మీ. ఐజ్వాల్ బైపాస్ రోడ్డు, ఐజ్వాల్ నగరంలో రద్దీని తగ్గించడం, లుంగ్లీ, సియాహా, లాంగ్ట్లై, లెంగ్పుయ్ విమానాశ్రయం మరియు సైరంగ్ రైల్వే స్టేషన్ వంటి వాటికి కనెక్టివిటీని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది దక్షిణ జిల్లాల నుండి ఐజ్వాల్‌కు ప్రయాణ సమయాన్ని దాదాపు 1.5 గంటలు తగ్గిస్తుంది, ఈ ప్రాంత ప్రజలకు గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుంది. ఈశాన్య ప్రత్యేక మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకం (రోడ్లు) కింద తెన్జావాల్-సియాల్సుక్ రోడ్డు, అనేక మంది ఉద్యానవన రైతులు, డ్రాగన్ ఫ్రూట్ పెంపకందారులు, వరి సాగుదారులు మరియు అల్లం ప్రాసెసర్లకు ప్రయోజనం చేకూరుస్తుంది, అదే సమయంలో ఐజ్వాల్-తెన్జావాల్-లుంగ్లీ హైవేతో కనెక్టివిటీని బలోపేతం చేస్తుంది. సెర్చిప్ జిల్లాలోని (రోడ్లు) కింద ఉన్న ఖంకౌన్-రోంగురా రోడ్డు మార్కెట్లకు మెరుగైన ప్రాప్యతను అందిస్తుంది మరియు ఈ ప్రాంతంలోని వివిధ ఉద్యానవన రైతులు మరియు ఇతర ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంది, అదే సమయంలో ప్రణాళిక చేయబడిన అల్లం ప్రాసెసింగ్ ప్లాంట్‌కు మద్దతు ఇస్తుంది.

# బ్రహ్మ కుమారీల ఆధ్యాత్మిక కృషిని ప్రశంసించిన మంత్రి.. మౌంట్ అబూలో ధ్యాన సమావేశం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:కేంద్ర ఆయుష్ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) మరియు ఆరోగ్య ఉ కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ ప్రతాపరావు జాదవ్ మౌంట్ అబూకు ఒక రోజు పర్యటన చేపట్టారు, అక్కడ ఆయన సమగ్ర ఆరోగ్యం మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించే వివిధ ముఖ్యమైన కార్యకలాపాలలో పాల్గొన్నారు.

తన పర్యటన సందర్భంగా, బ్రహ్మ కుమారీలు నిర్వహించిన జ్ఞాన్ సరోవర్‌లో మైండ్-బాడీ మెడిసిన్: లీడింగ్ హెల్త్‌కేర్ త్రూ సెల్ఫ్-కేర్‌పై 51వ జాతీయ సదస్సును మంత్రి ప్రారంభించారు. తన ప్రసంగంలో, ధ్యానం, అంతర్గత బలం మరియు సమగ్ర జీవనం యొక్క సందేశాన్ని వ్యాప్తి చేయడంలో బ్రహ్మ కుమారీల దశాబ్దాల సహకారాన్ని శ్రీ జాదవ్ హైలైట్ చేశారు. స్వీయ సంరక్షణపై వారి ప్రాధాన్యత భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వంతో ఆధునిక ఆరోగ్య సంరక్షణను అనుసంధానించాలని వాదించే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ దార్శనికతకు సజావుగా సరిపోతుందని ఆయన పేర్కొన్నారు. భారతదేశం ఆరోగ్య సంరక్షణలో వేగంగా పురోగతి సాధిస్తున్నందున, ఇటువంటి కార్యక్రమాలు నిజమైన శ్రేయస్సు అంటే మనస్సు, శరీరం మరియు ఆత్మ మధ్య సామరస్యాన్ని పెంపొందించడం అని నొక్కి చెబుతున్నాయని మంత్రి వ్యాఖ్యానించారు.

శ్రీ జాదవ్ జ్ఞాన్ సరోవర్‌లో బ్రహ్మ కుమారి శివానీ దీదీతో అర్థవంతమైన సంభాషణ నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సమానమైన "ధ్యాన దినోత్సవం" జరుపుకోవాలనే ఆమె ప్రతిపాదనను ఆయన అభినందించారు మరియు మద్దతు తెలిపారు.

ఒక ముఖ్యమైన ప్రకటనలో, జాతీయ ఔషధ మొక్కల బోర్డు బ్రహ్మ కుమారీల వ్యవసాయ విభాగం నేతృత్వంలోని మొక్కల పెంపకం కార్యక్రమాలకు మద్దతు ఇస్తుందని, సమగ్ర ఆరోగ్య పద్ధతుల్లో ఔషధ మరియు ఆధ్యాత్మిక మొక్కల వాడకాన్ని మరింత ప్రోత్సహిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

శ్రీ జాదవ్ తన పర్యటన సందర్భంగా, శాంతి స్తంభ్, గ్లోబల్ హాస్పిటల్, పాండవ్ భవన్ మరియు ఆర్ట్ గ్యాలరీతో సహా బ్రహ్మ కుమారీల అనేక ప్రముఖ సంస్థలను అన్వేషించారు.

ఈ ప్రదేశాలు సానుకూల శక్తిని మరియు ఆధ్యాత్మిక ప్రశాంతతను వెదజల్లుతాయని, సందర్శకులకు లోతైన అంతర్గత శాంతి మరియు భావోద్వేగ సమతుల్యతను అందిస్తాయని ఆయన పంచుకున్నారు.

మంత్రి ధ్యాన సెషన్‌లో కూడా పాల్గొన్నారు, దీనిని ఆధ్యాత్మికంగా సుసంపన్నం చేసేదిగా అభివర్ణించారు.

# ప్రజల దగ్గర ఉండే దిశగా భారతీయ జనతా పార్టీ విధివిధానాలు

## -పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తూళ్ల వీరేందర్ గౌడ్

హైదరాబాద్ సెప్టెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );భారతీయ జనతా పార్టీ విధివిధానాలు ప్రజల దగ్గర ఉండే దిశగా స్పష్టంగా ఉన్నవి. ప్రజల సమస్యలను ఎప్పుడూ తెలుసుకొని, వాటిని ఎలా పరిష్కరించాలో ఆలోచిస్తూ, నిఖార్సైన చర్యలు తీసుకుంటుందని భారతీయ జనతా పార్టీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ల వీరేందర్ గౌడ్ తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇతర రాజకీయ పార్టీల విధానాన్ని పోల్చితే? వారు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల దగ్గరికి వెళ్ళి, ఎన్నికలు పూర్తైన తర్వాత ప్రజల సమస్యలపై పట్టించుకోరు. కానీ భారతీయ జనతా పార్టీలో ఇలాంటి అలసత్వం ఉండదు. భారతీయ జనతా పార్టీ స్థాపించిన నాటి నుంచి ప్రజాసేవే ప్రధాన ఉద్దేశ్యంగా స్వీకరించి, ప్రతి కార్యకర్త అదే మంత్రంతో ముందుకు వస్తున్నారు. ప్రతి భారతీయ జనతా పార్టీ కార్యకర్త "నేను దేశ సేవకుడిని. దేశ సేవ కోసమే రాజకీయాల్లో ఉన్నాం" అని స్పష్టంగా చెబుతారు. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కావాలనే ఆశతో కాకుండా, దేశానికి సేవ చేయాలనే తపనతోనే పనిచేస్తారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు, కార్యక్రమాలు చేపడుతోంది. ప్రతి సంవత్సరం కనీసం 15 రోజుల పాటు ప్రజల సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే దిశగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వంతో కలిసి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేలా భారతీయ జనతా పార్టీ ముందుకెళ్తోంది. ప్రతి జిల్లాలో, ప్రతి గ్రామంలో కలెక్టర్ నోడల్ ఏజెన్సీగా నియమించుకొని ఈ సేవా కార్యక్రమాలు సమన్వయంగా నిర్వహిస్తు న్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



గారి 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్రంలో కనీసం 75 బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించాలని ఆలోచన చేయడం జరిగింది. ఈ ఆలోచనకు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు గారు ఆమోదం తెలిపారు. ప్రతి క్యాంపులో కనీసం 75 యూనిట్ల బ్లడ్ డొనేషన్ సాధించాల్సిన లక్ష్యంగా నిర్ణయించాం. సెప్టెంబర్ 17న బ్లడ్ డొనేషన్ క్యాంపులు, 18 వ తేదీన స్వచ్ఛ భారత్ కార్యక్రమం, 21వ తేదీన మారథాన్, అదేవిధంగా 25వ తేదీన దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిం చనున్నాం. అదేవిధంగా దివ్యాంగుల సంక్షేమం దృష్ట్యా ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అవార్డు పొందిన వ్యక్తులను ప్రత్యేకంగా సన్మానిస్తాం. అక్టోబర్ 2న మహాత్మా గాంధీ గారి జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతిని పురస్కరించుకొని, ఆత్మనిర్భర్ భారత్ భావనను ప్రోత్సహిస్తూ స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ప్రజలకు పిలుపునిస్తున్నాం. ప్రతి వ్యక్తి ఖాదీ వస్తువులు కొనుగోలు చేయడం ద్వారా దేశీయ పరిశ్రమల అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని కోరుతాం.

బిజెవైఎం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 21న ప్రత్యేక మారథాన్ '3K NAMO YUVA RUN – FOR A DRUG FREE NATION కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. ఈ మారథాన్ ద్వారా దేశ యువతలో డ్రగ్స్ వ్యసనాన్ని నిరోధించి, మత్తులో కాకుండా సరైన మార్గంలో నడిపించి, భారతదేశాన్ని డ్రగ్ ఫ్రీ నేషన్‌గా తీర్చిదిద్దాలని అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమం ద్వారా మన దేశం, తెలంగాణ రాష్ట్రం, యువతకు నూతన స్ఫూర్తిని నింపేలా ముందుకెళ్తాం. ఈ మారథాన్‌ను మినిస్ట్రీ ఆఫ్ యూత్ అండ్ స్పోర్ట్స్, యూనియన్ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అండ్ స్పోర్ట్స్ వారు కండక్ట్ చేస్తున్నారు. డ్రగ్స్ వ్యసనాన్ని నిరోధించడం, యువతను మత్తులోకి కాకుండా సరైన మార్గంలో నడిపించి, దేశాన్ని డ్రగ్ ఫ్రీ నేషన్‌గా తీర్చిదిద్దడం ప్రధాన లక్ష్యం. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం (ఎన్టీఆర్ మార్గం) నుండి ప్రారంభమై, నెక్లెస్ రోడ్డులో యూ-టర్న్ తీసుకొని తిరిగి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ముగుస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ హృదయపూర్వకంగా పాల్గొనాలని కోరారు. ఇది కేవలం యువతకోసం మాత్రమే కాకుండా, సమాజంలోని ప్రతి వ్యక్తికి డ్రగ్స్ వ్యసనంపై అవగాహన పెంచే గొప్ప ప్రయోజనం కలిగించే కార్యక్రమం. పోస్టర్స్‌లో ఉన్న క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి రిజిస్ట్రేషన్ ఫామ్ ద్వారా వ్యక్తిగత వివరాలు నమోదు చేయవచ్చు. మీ టీ షర్ట్ సైజ్‌ను కూడా నమోదు చేయడం ద్వారా, అందుకు అనుగుణంగా ప్రత్యేకంగా టీ షర్ట్ అందజేయబడుతుంది. పార్టిసిపేట్ చేసిన ప్రతి వ్యక్తికి కూడా సర్టిఫికెట్ అందజేయబడుతుంది. ఈ సర్టిఫికెట్, ఉద్యోగ అప్లికేషన్లు, యూనివర్సిటీ ప్రవేశాలు తదితర సందర్భాల్లో ఉపయోగపడుతుంది. ఈ మారథాన్ ద్వారా ప్రజలకు స్పష్టంగా చెబుతున్నాం . డ్రగ్స్ దారిలో మీరు వెళ్ళకండి. ఎవరైనా మీకు డ్రగ్స్ ఆఫర్ చేస్తే మీరు దీన్ని తిరస్కరించడానికి క్రెడిబిలిటీ పొందగలుగుతారు. ఇటీవల హైదరాబాద్‌లో రూ. 12,000 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేయడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో మన యువతను డ్రగ్స్ బారిన పడకుండా, సరైన మార్గంలో నడిపించడం మనందరి బాధ్యత అని అన్నారు.. మొత్తం దేశంలో 75 స్థానాల్లో, 10 లక్షల మందికి పైగా పాల్గొనే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చనున్నాం. అదేవిధంగా ట్రెక్కింగ్ క్లబ్, వాకింగ్ క్లబ్, వాకర్స్ అసోసియేషన్, టీచర్స్ అసోసియేషన్స్, పేరెంట్స్ అసోసియేషన్స్, స్కూల్ అసోసియేషన్స్ వంటి ఏ క్లబ్ అయినా స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావచ్చు. ఇది భారతీయ జనతా పార్టీకి సంబంధించిన కార్యక్రమం కాదు, స్వచ్ఛంద భావనతో, సేవా ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమం. ఎవరైనా మారథాన్ రన్ చేయలేని పరిస్థితిలో ఉంటే కూడా, తమ సన్నిహితులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేసారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

ఆదిలాబాద్, సెప్టెంబర్ 12: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సీఐటీయూ తాండూర్ మండల కన్వీనర్ దాగం రాజారాం డిమాండ్ చేశారు.

తాండూరు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మహాసభ లీలారాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా లేబర్ కోడ్స్‌తెచ్చిందని ఆరోపించారు.

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కార్మికులకు వేతనాలు పెంచుతామని గద్దెనెక్కి కార్మికుల సమస్యలు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రతి నెల వేతనాలు, ఇతర బిల్లులు ప్రభుత్వం చెల్లించకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు.

దసరా పండుగ వస్తున్నా ఇంకా రాష్ట్ర ప్రభుత్వం జీతాలు, బిల్లులు చెల్లించకపోతే పండుగ ఎలా జరుపుకోవాలని ప్రశ్నించారు. సెప్టెంబర్ 19న వెంచర్ల పట్టణంలో జరిగే మధ్యాహ్నభోజన కార్మిక సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ మహాసభలో కె విజయలక్ష్మి, డి సరిత, ఎం ప్రమీల, హనుమక్క, సత్యవతి, వరలక్ష్మి, జైనేని లక్ష్మి, బంగుబాయి, డి మల్లుబాయి, కే వెంకటమ్మ, బి లీల మగ్దుంబి, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ విద్యార్థుల ఎంపిక



కరీంనగర్, సెప్టెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి) విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించాలని, వివిధ రకాల క్రీడల పోటీలలో పాల్గొనేందుకు కావలసినటువంటి ప్రోత్సాహంతో పాటు వనరులను కల్పించాలని, తద్వారా వారు విజయం సాధిస్తారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనీటాట్స్ ప్రాంగణంలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడారంగంలో నైపుణ్యం వచ్చే విధంగా శిక్షణ ఇప్పించాలని శిక్షణ అనంతరం వివిధ స్థాయిలలో నిర్వహింపబడి నటువంటి వివిధ పోటీలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రోత్సాహం అందించాలని, తద్వారా వారికి విజయాన్ని సాధించడం చాలా సులభం అవుతుందని వారు చెప్పారు. క్రీడల పోటీల వలన విద్యార్థులకు జరిగే లాభాలు ఎన్నో అని వారు అభిప్రాయపడ్డారు. క్రీడల యొక్క ప్రాముఖ్యత దృష్టిలో ఉంచుకొని పాఠశాల స్థాయిలో చక్కటి శిక్షణతో పాటు ప్రోత్సాహం అందించడం ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఆరంభం నాటి నుండి కొనసాగుతున్నదని హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించినటువంటి ఎస్జిఎఫ్ అర్బన్ స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఘనవిజయాలు సాధించారని వారు తెలిపారు. సిహెచ్ శ్రేయన్స్ వర్మ -9వ తరగతి, అండర్ 14 విభాగంలో 600, 400 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, పి.ఆరాధ్య -8వ తరగతి, అండర్ -14 బాలికల విభాగంలో, షాట్ పుట్ లో రజత పతకం మరియు ఎస్ వైష్ణిక - 10వ తరగతి, అండర్ 17 ట్రిపుల్ జంప్ విభాగంలో రజత పతకం సాధించడమే కాకుండా రాష్ట్రస్థాయి పోటీలకు సైతం ఎంపికైనారని సంతోషం వ్యక్తం చేస్తూ విజేతలకు పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి రాష్ట్రస్థాయిలోనూ ఈ స్ఫూర్తిని కొనసాగించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యే విధంగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, న్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాలిగౌరారం వల్లాలలో అమరవీరుల స్మారక స్తూపం ఆవిష్కరణ




తుంగతుర్తి సెప్టెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )చనల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన 10 మంది అమరవీరుల జ్ఞాపకార్థం నిర్మించిన స్తూపాన్ని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. 1948లో స్వాతంత్ర సమరంలో వీరమరణం పొందిన 10 మంది అమరవీరులను స్మరించుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జి విశ్వనాథ్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల స్యామ్యూల్, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి, సీనియర్ నాయకులు జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం కృషి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలో 5 వార్డు మహాలక్ష్మి విధి,నాంపల్లి, బొజ్జపల్లి లో పలు కుల సంఘ,మహిళ సంఘ భవనాల నిర్మాణనికి స్పెషల్ డెవలెప్మెంట్ ఫండ్స్ నుండి మంజూరు కాబడిన ప్రొసీడింగ్ పత్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. బొజ్జపల్లిలో మహిళ సంఘ భవనం, బతుకమ్మ తెప్ప, పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రహరీ



గోడ నిర్మాణనికి భూమి పూజ నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుతూ ముందుకు పోతున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ ముందుకు పోతున్నామన్నారు. ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు. ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.

500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు. ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని, ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బొజ్జపల్లి బతుకమ్మ తెప్ప నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, మహిళల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ఈ తెప్ప నిర్మాణం ముఖ్యమైన భాగంగా మారనుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజల,మహిళలల ఆవశ్యకతలను దృష్టిలో ఉంచుకొని బతుకమ్మ తెప్ప నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.

# గంజాయి,ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న, ఇతరులకు విక్రయించిన కఠిన చర్యలుతప్పవు:టాస్కోఫోర్స్ ఎస్.ఐ శ్రీకాంత్..



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్న ఇతరులకు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని టా స్కో ఫోర్స్ ఎస్సై శ్రీకాంత్ అన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్ములానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని, ప్రభుత్వం నిషేధించిన గంజాయి,మరే ఇతర మత్తు పదార్థాల గురించి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ పరిధిలో ఉన్న ఉన్న పాన్ షాపులలో,కిరాణా షాప్ లలో మత్తు పదార్థాలను గుర్తించే పోలీస్ నార్కోటిక్ జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ...జిల్లాలో జిల్లాలో మత్తు పదార్థాల నిర్ములానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని,జిల్లాలో విన్నూత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు అనార్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందువలన పట్టణ పరిధిలో ఉన్న పాన్ షాప్ లలో గంజాయి పదార్థాలను గుర్తించే జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని,జిల్లాలో గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న, ఇతరులకు విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా వ్యక్తుల వద్ద,పాన్ షాప్ లలో కిరాణా షాపుల్లో మరే ఇతర షాపుల్లో నైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం



వేములవాడ, సెప్టెంబర్ 12:వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో రేకుర్తి కంటి దవాఖాన వారి సహకారంతో మెగా ఉచిత కంటి ఆపరేషన్ శిబిరంను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో త్వరలో కొన్ని మెగా క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు నిర్వహించడానికి వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, త్వరలోనే హను మాజీపేట గ్రామంలో మెగా వైద్య శిబిరం నిర్వహిం చడానికి సన్నహాలు చేస్తుందని వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. లింగంపల్లి గ్రామంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి దాదాపు 60 మంది వరకు పరీక్షలు నిర్వహించి, పదిమందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉన్నందున వారిని రేకుర్తి కంటి దావకానకు పంపడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ తోట శేఖర్, ఆకుల శ్రీధర్,గోస్కుల రవి, నరేందర్, పసుల అంజయ్య. జంకె మధు పాల్గొన్నారు.

# బాత్రూమ్‌కు వెళ్లి వస్తానని చెప్పిన మహిళ అదృశ్యం

మెదక్, సెప్టెంబర్ 12:: బాత్రూమ్‌కు వెళ్లి వస్తానని చెప్పి మహిళ అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని తుజాల్పూర్ గ్రామం అర్జుతాండాలో గురువారం చోటుచేసు కుంది. ఎస్ఐ లింగం కథనం ప్రకారం తుజాల్పూర్ గ్రామం అర్జుతాండాకు చెందిన కొర్ర పవన్‌కు గత మూడు సంవత్సరాల క్రితం మేడ్చల్ జిల్లా, దుండిగల్ మండలం, గండిమైసమ్మ గ్రామానికి చెందిన బానోత్ మౌనిక (20)తో వివాహం జరిగింది.

పవన్‌కు మానసికస్థితి సరిగ్గా లేక రెండు సంవత్సరాల క్రితం మౌనిక భర్తతో గొడవ పడి తల్లిగారింటికి వెళ్లిపోయింది. ఈ నెల 8వ తేదీన మేడ్చల్ కోర్టు నందు మౌనిక పవన్ కుటుంబ సభ్యులు మాట్లాడుకొని రాజీపడ్డారు. అదే రోజున మౌనిక పవన్ ఇంటికి రావడం జరిగింది. గురువారం నాడు మధ్యాహ్న సమయంలో మౌనిక బాత్రూమ్‌కు వెళ్లి వస్తానని తన భర్త పవన్‌కు చెప్పి వెళ్లి మళ్లీ ఇంటికి తిరిగిరాలేదు. అయితే ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చుట్టు పక్కల వారిని, తల్లిదండ్రుల వద్ద వెతికినా ఎలాంటి జాడ తెలియలేదు.

# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భూదాన్ పోచంపల్లి నూతన కార్యవర్గం ఎన్నిక

నల్గొండ, సెప్టెంబర్ 12: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భూదాన్ పోచంపల్లి మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షుడిగా వై.రవీందర్, కార్యదర్శిగా జె.వెంకటేశం, ఫైనాన్స్ సెక్రటరీగా పి.సత్తిరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా జి.సుదర్శన్, వైస్ ప్రెసిడెంట్‌గా కృష్ణారెడ్డి, ప్రభావతి, జాయింట్ సెక్రటరీగా నరసింహారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అండాలు, పబ్లిసిటీ సెక్రటరీగా జె.సుదర్శనం, జిల్లా కౌన్సిలర్‌గా పి.సుదర్శన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేశారు.

# వ్యాపారి కళ్లలో కారం జల్లి 40 లక్షలు చోరీ..

# పారిపోతుండగా దొంగల కారు బోల్తా

హైదరాబాద్, సెప్టెంబర్ 12: రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి సమీపంలో సినీ ఫక్కీలో దారి దోపిడీ జరిగింది. ఓ వ్యాపారి 40 లక్షలను తీసుకెళున్నాడనే సమాచారంతో అతడి కారును పలువురు దుండగులు వెంబడించారు. వ్యాపారి కారును ఢీకొట్టడమే కాకుండా, అతని కళ్లలో కారం జల్లి డబ్బులు తీసుకుని పారిపోయారు.

ఈ క్రమంలో దుండగులు ప్రయాణిస్తున్న కారు సైతం బోల్తాపడింది. అప్పటికే స్థానికులు వెంటపడుతుండటంతో కారును అక్కడే వదిలేసి అందినకాడికి డబ్బులు తీసుకుని పరారయ్యారు.

వివరాల్లోకి వెళ్తే.. ఓ స్టీల్ వ్యాపారి రూ. 40 లక్షలు తీసుకుని ఫోర్డ్ ఫిగో కారులో వికారాబాద్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరాడు. ఇది తెలుసుకున్న కొందరు దుండగులు స్విఫ్ట్ డిజైర్ కారులో వారిని వెంబడించారు.

ఈ క్రమంలోనే ముందు వెళ్తున్న వారి కారును ఢీకొట్టారు. అప్పుడు ముందు కారు ఆగడంతో రాళ్లతో కారు అద్దాలు పగలగొట్టారు. అనంతరం వ్యాపారి కళ్లలో కారం కొట్టి బొమ్మ తుపాకీతో బెదిరించి, 40 లక్షల నగదు తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు.

వ్యాపారి నుంచి డబ్బు దోపిడీ చేసి పారిపోతున్న క్రమంలో దుండగులు ప్రయాణిస్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు అదుపుతప్పింది.

శంకర్‌పల్లి మండలం కొత్తపల్లి గ్రామ సమీపంలో వారి కారు బోల్తా పడింది.

అప్పటికే స్థానికులు వెంటపడుతుండటంతో తమ కారును, సామగ్రిని వదిలేసి.. అందినకాడికి డబ్బులు తీసుకుని అక్కడి నుంచి పరారయ్యారు. స్థానికుల ఫిర్యాదుతో ఘటనాస్థలికి వచ్చిన పోలీసులు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కారు, బొమ్మ తుపాకీతో పాటు కత్తి, కారం, నగదును స్వాధీనం చేసుకున్నారు. కారు నంబర్, సీసీ టీవీ ఫుటేజీల ఆధారంగా పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.** RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com